# 4వ అధ్యాయం

# గృహ సంఘాలు

గృహ సంఘాల గురించి ప్రజలు మొదట విన్నప్పుడు ఈ గృహ కూడికలకు మరియు సంస్థాపరమైన చర్చి భవన నిర్మాణమునకు మధ్య ఉన్న తేడా కేవలం వాటి పరిమాణాలు మరియు పరిచర్యకు అనుకూలించే వాటి సామర్ధ్యాలేనని ప్రజలు అపోహపడుతుంటారు. కొన్ని సార్లు ప్రజలు చర్చిభవనములు అందించే శ్రేష్టమైన పరిచర్య గృహ సంఘాలు ఇవ్వలేవనే నిర్ణయానికి వస్తుంటారు. 'పరిచర్య' అన్న దానిగురించి నిర్వచించినట్లయితే, అది శిష్యులను తయారు చేయుటంలో దోహదపడుతుందని క్రీస్తును పోలి జీవించుటకు సహాయపడుతూ సేవకు వారిని సిద్ధం చేస్తుందని చెప్పవచ్చు. అటువంటప్పుడు ఈ సంస్థాపరమైన చర్చి వల్ల ప్రయోజనం ఉండదు, ముందు అధ్యాయంలో నేను సూచించినట్లుగా అవి నిరుపయోగమైనవి. ఈ గృహ సంఘాలలో సంస్థాపరమైన సంఘమువలె అనేక కార్యక్రమాలు జరిపించుటకు వీలు కానప్పటికీ, **నిజమైన** పరిచర్యను అందించటంలో ఇవి విజయం సాధించగలవు.

కొంతమంది గృహ సంఘాలు నిజమైన చర్చిగా ఉండుటకు తిరస్కరిస్తారు ఎందుకంటే వారికి చర్చి భవనం లేదు కనుక, అటువంటి వారు ఆది సంఘం స్థాపించబడిన మొదటి మూడు వందల సంవత్సరముల కాలంలో నివసించినట్లయితే వారు ప్రపంచంలోని ప్రతి సంఘాన్ని ఒక నిజమైన చర్చిగా ఉండుటను తిరస్కరించిఉండేవారు. యేసు ప్రకటించిన దాంట్లో వాస్తవముఇది: " ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను". విశ్వాసులు ఎక్కడ కూడుకోవాలన్నదాని గురించి యేసు చెప్పనేలేదు. కనీసం ఇద్దరు విశ్వాసులు ఉన్నప్పటికీ వారు తన నామంలో కూడుకున్నట్లయితే వారిమధ్య తాను ఉంటానని ఆయన వాగ్ధానం చేశాడు. రెస్టారెంటులలో క్రీస్తు శిష్యులు చేరి ఒక బల్లదగ్గర కలసి భోంచేస్తూ, బైబిలు సవాళ్ళను బోధనలను పంచు కుంటూ ఒకరినొకరు ప్రభోదించు కుంటున్నట్లయితే ఆదివారపు ఆరాధనలో అనేక చర్చి భవనాలలో జరిగే పరిచర్యకన్న క్రొత్త నిబంధనలోని సంఘ నమూనాకు చాలా దగ్గరగా ఉండటానికి ఆస్కారమున్నది.

గత అధ్యాయములో సంస్థాపరమైన సంఘంకన్న గృహ సంఘాలకు ఉన్న ప్రయోజనాల పట్టికను ఇచ్చాను. నేను ఈ అధ్యాయమును, గృహసంఘాలు శిష్యులను తయారు చేయు విధానంలో సమర్థవంతంగా ఉండటానికి గల కారణాలను, అవి బైబిలు సూచించే విధానాలకు ప్రత్యామ్నాయులు గా ఉండటానికి గల కారణాలను పేర్కొంటూ ప్రారంభించ దలచాను. ఈ సంస్థాపరమైన సంఘాలను ఆ సంఘాల పాస్టర్లను దాడిచేయాలన్నఉద్దేశ్యం నాకు లేదన్నవిషయాన్ని సంఘానికందరికీ చెప్పాలనుకుంటున్నాను. ఇటువంటి సంస్థాపరమైన చర్చి పాస్టరులు దేవుని సంతోషపెట్టుటకు వాళ్ళ పరిధులలోనే వారు లేరన్నవిషయాన్ని సంఘాని

కందరికీ చెప్పాలనుకుంటున్నాను. ఇటువంటి సంస్థాపరమైన చర్చి పాస్టరులు దేవుని సంతోషపెట్టుటకు వాళ్ళ పరిధులలోనే వారు చేయగలిగినంత చేస్తున్న నిజాయితి మరియు దైవభక్తిగల వారు ఎందరో ఉన్నారు. ప్రతి సం॥ ఇటువంటి సంఘాల పాస్టరులకు ఉపదేశిస్తూ ఉంటాను. నేను వారిని ఎంతో ప్రేమిస్తూ, అభినందిస్తూ ఉంటాను. ఈ లోకంలోని అతి మంచి వారిలో వారు కొందరు. వారి విధి నిర్వహణలు ఎంత కష్టమో నాకు తెలుసు. గనుక, వారి శ్రమలను వీలయినంతవరకు తగ్గించి అదే సమయములో ఎంతో ఆనందంతో శక్తివంతంగా చేయుటకు సహాయపడే ప్రత్యామ్నయం చూపాలని ఆశపడుతున్నాను. ఈ గృహ సంఘం బైబిలు సూచించే విధానానికి ఒక మాదిరిగా ఉండి, దేవుని రాజ్యవిస్తరణకు మరియు శక్తివంతమైన శిష్యులను తీర్చి దిద్దుటకు దోహదపడుతుంది. నాకు ఒక చిన్న సందేహం ఉంది, ఈ సంస్థాపరమైన సంఘ కాపరులు గనుక ఈ గృహ సంఘాలలో పరిచర్య చేసినట్లయితే, వారు ఎంతో సంతోషముగలవారై, ఎంతో శక్తి వంతంగా తమ పరిచర్యను నిర్వర్తించే వారుగ ఉండేవారు.

నేను దాదాపు ఇరవై సంవత్సరములు పైబడి ఒక సంస్థాపరమైన సంఘానికి కాపరిగా ఉంటూ నాకు తెలిసిన దానితో నా శక్తివంచన లేకుండా పనిచేశాను. ఆదివారపు ఆరాధన
నిమిత్తం కొన్ని నెలలుగా సంఘాలను దర్శించిన తరువాత, నాకు మొదటి సారిగా ఒక సామాన్యమైన విశ్వాసిగా చర్చికి హాజరవటం అనునది ఎలా ఉంటుందో తెలుసుకున్నాను. ఇది నాకళ్లను తెరిపించింది.చాలామంది చర్చికి హాజరు అవటానికి ఎందుకని ఆశక్తి చూపటం లేదు అన్నది గ్రహించటం ప్రారంభించాను. పాస్టరు తప్ప దాదాపు అందరిలాగే నేను కూడ ముగింపు కొరకు ఎదురు చూస్తు కూర్చొని ఉంటాను. అది ముగిసాక చివరికి అప్పుడు, ఒక బోరుకొట్టిన ప్రేక్షకుడిగా కాక పాలుపంచుకొనిన వ్యక్తిగా ఇతరులతో కాలక్షేపం చేసేవాడిని. ఆ అనుభవం, ఒక మంచి ప్రత్యామ్నయం గురించి నేను ఆలోచించటం ప్రారంభించేలా చేసింది. తద్వార గృహ సంఘ నమూన గురించి పరిశోధించటం ప్రారంభించాను. ఈ ప్రపంచంలో, లక్షలాది గృహ సంఘాలు ఉంటున్నట్లుగా తెలుసుకొని ఆశ్చర్యపోయాను, మరియు ఈ గృహసంఘాలు, సంస్థాపరమైన సంఘాలకన్నా ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉన్నట్లుగా నిర్ధారణకు వచ్చాను.

ఈ పుస్తకాన్ని చదువుతున్న అనేక మంది కాపరులు ఈ గృహ సంఘాలను చూసుకునే వారుగా కాక సంస్థాపరమైన సంఘాలను చూసుకునే వారైఉన్నారు. చాలా మంది పాస్టరులకు, నేను వ్రాసింది చాలా వరకు అతివాదంగా కనిపించటం వల్ల వారు దానికి మొదట సమ్మతించరని నాకు తెలుసు. నేను చెప్పిన విషయాలను ధ్యానించుటకు వారు కొంత సమయమును వెచ్చించాలని కోరుతున్నాను, అంతేకాని ఒక్క రాత్రిలో దాన్నంతటినీ అవలంభించాలని కోరుకోవటంలేదు. కాపరుల పట్ల మరియు వారి సంఘాలపట్ల నాకున్న ప్రేమచేత ప్రేరేపించబడి వారి కొరకు ఇది వ్రాస్తున్నాను.

## బైబిలులో చెప్పబడిన ఒకేఒక సంఘం

ప్రత్యేకమైన భవనం కలిగిన సంస్థాపరమైన సంఘం గురించి క్రొత్త నిబంధనలో ఎక్కడా పేర్కొనబడలేదు కాని క్రొత్తనిబంధనలోని ఆది సంఘంలో గృహ సంఘాలు స్పష్టమైన ప్రమాణాలుగా ఉండినవి.

> ఇట్లు ఆలోచించుకొని అతడు మార్కు అను మారుపేరుగల యోహాను తల్లియైన మరియ ***యింటికి*** వచ్చెను; అక్కడ అనేకులుకూడి ప్రార్థన చేయుచుండిరి (అపొఐ 12:12).
>
> ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక ***బహిరంగముగాను***, (చర్చి భవనంలో కాదు) ***ఇంటింటను*** (అపొ 20:20)
>
> క్రీస్తుయేసునందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును, అకులకును నా వందనములు చెప్పుడి. మరియు, ***వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి***.(రోమా 16:3-5; ఇటువంటి గృహ సంఘములనే రోమా 16:14-15లో మరో రెండిటిని చూస్తాం)
>
> ఆసియలోని సంఘము వారు మీకు వందనములు చెప్పుచున్నారు. అకుల ప్రిస్కిల్ల అనువారును, ***వారి యింటనున్న సంఘమును***, ప్రభువునందు మీకు అనేక వందనములు చెప్పుచున్నారు (1కొరంథీ 16:19)
>
> లవొదికయలో ఉన్న సహోదరులకును, నుంఫాకును, ***వారి యింట ఉన్న సంఘమునకును*** వందనములు చెప్పుడి" (కొలస్స 4:15).
>
> మన సహోదరియైన అప్ఫియకును, తోడి యోధుడైన అర్ఖిప్పునకును, ***నీ యింట ఉన్న సంఘమునకును*** శుభము (ఫిలేమోను 1:2).

ఆది సంఘం చర్చి భవనాలను కట్టక పోవటానికి గల కారణం అది ఇంకా బాల్యదశలో ఉండుటయే నని ఒక వాదన ఉండేది. అయితే క్రొత్త నిబంధన చరిత్రలో బాల్యదశ రెండు ***శతాబ్దాలు***గా స్థిరంగా ఉంటూవచ్చిందని వ్రాయబడింది. కనుక చర్చి భవన నిర్మాణము ఆనునది చర్చి పరిణితి చెందినది అనుటకు చిహ్నంగా ఉన్నది. కాని అపొస్తలుల సంఘం ***ఎప్పటికీ*** మార్పు చెందలేదు.

అపొస్తలులలో ఎవ్వరుకుడా చర్చి భవనం కట్టక పోవటానికిగల కారణం అది దేవుని చిత్తానికి వ్యతిరేకమని వారు భావించి ఉండవచ్చు అని అనుకుంటాను, ఎందుకంటే

యేసు వారికి ఎటువంటి సూచనలు, మాదిరులు ఇవ్వలేదు, కనుక ***ప్రత్యేక భవనం*** అంటూ ఏదీ లేకుండానే ఆయన శిష్యులను తయారు చేసాడు, మరియు శిష్యులను చేయుమని తన శిష్యులకు ఆజ్ఞాపించాడు. వారికి ప్రత్యేక భవనం గూర్చిన అవసరత కనిపించలేదు. అది అంత సాధారణంగా వుండినది. యేసు వారితో సర్వలోకమునకు వెళ్లి శిష్యులను చేయుడి అని చెప్పినప్పుడు ఆయన శిష్యులు ఇలా అనుకోలేదు, "మనం చర్చి భవనం కట్టి, అందులో వారానికి ఒకసారి ప్రసంగాలు చెప్పాలి అనునది ఆయన ఉద్దేశ్యం అయిఉన్నది."

ఇంకా చెప్పాలంటే ఈ భూమి మీద మీ కొరకు ధనం సమకూర్చుకొనవద్దు అని చెప్పిన క్రీస్తు ఆజ్ఞను ఉల్లంఘించినట్లుగా ఈ చర్చి భవన నిర్మాణం భావించబడుతోంది. అనవరమైన వాటికి డబ్బులు వృధా చేస్తూ, దేవుని రాజ్యం నుండి మారుమనస్సును కలిగించే పరిచర్యకు అవసరమైన వనరులను దొంగిలిస్తున్నారు.

## బైబిలు సూచించే సేవ

ఇది గృహ సంఘాలు సంస్థాపరమైన సంఘాలను కలిగి ఉన్నాయి అనెడి రెండవ ప్రయోజనానికి దారితీస్తుంది. ఈ గృహ సంఘ నమూన తన సంఘస్తుల ద్వార దైవికమైన సేవను పెంపొందిస్తోంది, అది శిష్యత్వమునకు కావలసిన ఒక ముఖ్యమైన లక్షణం.[14] చర్చి భవనముల మీద, అనగా వాటిని సొంతానికి గాని, అద్దెకు గాని లేదా మరమతులకు వాటిని విస్తరింపచేయుటకు పునఃనిర్మించుటకు, ఎయిర్‌కండిషన్ ఇతరత్రవాటికి డబ్బులు  వృధా చేయకూడదు. ***అపొస్తల గ్రంథములో వ్రాయబడినట్లుగా*** వాటి మీద వెచ్చించే సొమ్మును, పేదలకు తింటానికి, కట్టుకోవటానికి, సువార్తను ప్రకటించటానికి, శిష్యులను తయారుచేయుటకు వినియోగించవచ్చును. దేవుని రాజ్యం నిమిత్తం, మంచి పనులను చేయుట గురించే ఆలోచించండి, చర్చిభవన నిర్మాణం కోసం వెచ్చించే లక్షలాది డాలర్లు, సువార్త ప్రకటింపు కోసం, పేదల సేవకోసం వినియోగించినట్లయితే ఎలా ఉంటుంది అనే ఇటువంటి మంచి విషయాలనే ఆలోచించండి! ఇది దాదాపు ఊహించలేనిది.

ఇంకాపోతే 20 మంది కంటే ఎక్కువ సభ్యులు లేని ఈ గృహ సంఘాలను నడిపించే సంఘ పెద్ద/కాపరి/నాయకుడు వాస్తవంగా "గుడారములను తయారు చేయువారు" (అనగా ఏ భత్యమూ లేని పని). ఈ సంఘంలో పరిణితి చెందిన విశ్వాసులు ఎక్కువమంది ఉన్నప్పుడే అది సాధ్యపడుతుంది. వాస్తవంగా అటువంటి సంఘాలు పరిచర్య నిమిత్తం ఎటువంటి ఆర్థికవనరులను ఆశించవు.

బైబిలు సంఘ పెద్ద/కాపరి/నాయకుడు అనువారు తాము చేసిన పనికి జీతం పొందవలెనని సూచిస్తున్నది. కనుక ఎవరైతే తమ పూర్తి సమయాన్ని పరిచర్య కొరకు వెచ్చిస్తారో దానిద్వారానే వారి పూర్తి జీవనాన్ని పొందవలెను (1తిమోతి5:17-18). ఒక గృహ సంఘంలో

---

[14] www.shepherdserve.org లోని బైబిలు అంశములు క్రింద "డబ్బు గురించి యేసు చెప్పే మాటలు" మీరు చూడగలరు.

పదిమంది ఉద్యోగస్తులు వుండిన యెడల వారిచ్చే దశమభాగం,ఆ సంఘ కాపరి సగటు జీవనానికి సహాయపడుతుంది. ఐదుగురు ఇచ్చే దశమ భాగం,ఆ కాపరి వారంలో సగభాగం తన సమయం పరిచర్యకు వెచ్చించేలా సహాయపడుతుంది.

గృహ మందిరము యొక్క విధానాలను అనుసరిస్తూ, చర్చి భవన నిర్మాణమునకు వెచ్చించే సొమ్ము పాస్టర్ల పోషణకు వినియోగించబడాలి, కనుక సంస్థకు చెందిన పాస్టరులు, శీఘ్రంగా వృద్ధిచెందుతున్న గృహమందిరములు తమ ఉద్యోగ భద్రతకు ముప్పుకలిగిస్తున్నాయని ఎన్నడూ తలంచరాదు. సంఘంలోని అనేక ఇతర స్త్రీ పురుషులు తమతమ వృత్తి లేక ఉద్యోగపరమైన పరిచర్య ద్వార దేవునికి సేవచేయవలెననెడి కోరికను దేవుడు తమ హృదయములో ఉంచినాడన్న సంగతిని గ్రహించాలి.[15] అది ఒకవిధంగా శిష్యులను తయారు చేయవలెనన్న లక్ష్యాన్ని నెరవేర్చటానికి సహాయపడుతుంది. ఇంతేకాకుండా నెలసరి ఆదాయం ఉన్న ఒక 20 మంది సభ్యులతో ఉన్న గృహ సంఘం తన రాబడిలో సగ భాగమును సువార్త అందించు వారికి మరియు పేదలకు ఇవ్వటానికి సాధ్య పడుతుంది.[16]

ఒకవేళ ఈ సంస్థాపరమైన సంఘాలు గృహ సంఘాలుగా మారినట్లయితే అందులో తమ ఉద్యోగాలు పోగొట్టుకొన్నవారు అనగా కార్యకలాపాలను నిర్వహించు వారు మరియు అది చేపట్టే పనులకు సహకరించు సిబ్బంది, మరియు ప్రత్యేక పరిచర్య చేయువారు (ఉదాహరణకు చిన్నపిల్లల మరియు యౌవనస్థుల పరిచర్యలు) బైబిలులో లేని పరిచర్యను ఒదులుకొని బైబిలు ప్రకారమైన పరిచర్యను చేయటానికి ఇష్టం చూపరు. గృహసంఘాలకు చిన్నపిల్లల మరియు యౌవనస్థుల పరిచర్యల అవసరత ఉండదు. ఎందుకనగా ఆ బాధ్యత తల్లిదండ్రులదని బైబిలులో వ్రాయబడిఉంది. సంఘంలోని వారు క్రైస్తవ సంస్కృతికి సంబంధించిన కట్టుబాటులకన్నా, బైబిలు సత్యాలను అనుసరించటానికి ప్రయత్నిస్తుంటారు. తల్లిదండ్రులులేని క్రైస్తవ యువకులు వ్యవస్థీకరించబడిన సంఘంలో మాదిరిగానే గృహమందిరములలో చేర్చబడి శిష్యులుగా మార్చబడుతున్నారు. క్రొత్తనిబంధనలో "చిన్న పిల్లల పాస్టరు" లేదా "యౌవనస్థుల పాస్టరు" గురించి పేర్కొనకపోవడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది? క్రైస్తవ్యం మొదలైన 1900 సం॥ వరకు అటువంటి పరిచర్యలు స్థాపించబడలేదు. ఉన్నఫళంగా వాటి అవసరత ఇప్పుడు ఎందుకువచ్చింది, మరి ముఖ్యంగా ఐశ్వర్య వంతమైన పశ్చిమ దేశాలలో?[17]

---

[15] ఇది విపరీతంగా అనిపిస్తున్నప్పటికీ, చర్చి భవనం యొక్క అవసరతకు గల ఏకైక కారణం ఏమనగా చిన్న చిన్న గృహ సంఘాలను చూసుకునే నాయకులు లేకపోవటమే, ఇది సంస్థాపరమైన సంఘాలలోని సామర్థ్యముగల నాయకుల యొక్క శిష్యత్వపు లోపము వల్ల జరిగెడు ఫలితమే. సంస్థాపరమైన సంఘాల పాస్టరులు వాస్తవంగా తమ సంఘంలోని దేవుని పిలుపు అందుకున్న పాస్టరులను దొంగిలిస్తు నేరం చేస్తున్నారా? అవును.

[16] చాలా మంది సంస్థాపరమైన సంఘ పాస్టరులు తాము శిష్యులము కావటము కన్న అనేకులను పర్యవేక్షించటంలో నిష్ణాతరులైఉంటారు.

[17] లేఖనములలో "సీనియర్ పాస్టరులు" "సహపాటి పాస్టరు" లేదా "సహాయ పాస్టరు"ల గురించి ఎందుకని ప్రస్తావించబడలేదు అని మనం ప్రశ్నించవచ్చు. ఈ ఆధునిక చర్చిలు వాటి నిర్మాణ తీరును బట్టి ఈ పదవులు చాలా అవసరం అనిపిస్తోంది. కాని ఆది సంఘంలో దాని నిర్మాణతీరును బట్టి ఇటువంటి బిరుదులు అవసరముండేవి కావు. ఇరవై మంది సభ్యులుఉన్న గృహ సంఘాలకు సీనియర్, (తరువాయి భాగం పక్క పేజీ లో చూడుము)

చివరిగా మరిముఖ్యంగా కొన్ని పేద దేశాలలోని పాస్టరులకు ఈ ధనిక దేశాల సహాయ సహకారాలు లేకుండా, చర్చి బిల్డింగులకు అద్దె కట్టవలనన్నా, లేదా సొంతం చేసుకోవాలన్న గగనమై పోతోంది. ఇలా ఒకరి మీద ఆధారపడే అవాంఛనీయమైన పరిణామాలు అనేక రూపాల్లో ఉంటాయి. ఈ సమస్య 300సం॥దాక క్రైస్తవ్యంలో ఉద్భవించలేదన్నది వాస్తవం. నీవు ఒక అభివృద్ధి పొందుతున్న దేశంలో పాస్టరువై ఉంటే, నీ సంఘస్థులు నీ సొంత చర్చి బిల్డింగు కొరకు ధన సహాయం చేయక పోయినట్లయితే, నీ దేశానికి వచ్చిన అమెరికా సందర్శకుల దగ్గరున్న బంగారాన్ని కొట్టివేయాలన్న ఆశతో వారిని ఆశ్రయించకు. దేవుడు నీ సమస్యను ఇదివరకే పరిష్కరించాడు. నీవు శిష్యులను విజయవంతంగా తయారు చేయుటకు నిజంగా చర్చి బిల్డింగు అవసరం లేదు. బైబిలు సూచించే మాదిరిని అవలంభించు అంతే చాలు.

## విడిపోయిన కుటుంబాల ముగింపు

గృహ మందిరములకున్న మరియొక ప్రయోజనం ఏమిటంటే, పిల్లలను యౌవనస్థులను శిష్యులుగా చేయటంలో తక్కిన వాటికన్న ఓమెట్టు పైనే ఉంటున్నాయి. ఈరోజుల్లో సంస్థాపరమైన సంఘాలు(మరి ముఖ్యంగా అమెరికాలోని పెద్ద సంఘాలు) ఆచరించే గొప్ప అసత్యాలలో ఒకటి, వారు అందించే యౌవనస్థుల మరియు చిన్నపిల్లల పరిచర్యలు. అయినను వారు ఒక వాస్తవాన్ని గుర్తించటంలేదు, ఏమిటంటే ఈ ఉత్సాహభరితమైన చిన్నపిల్లల మరియు యౌవనస్థుల పరిచర్యలలో కొన్ని సంవత్సరాలుగా పాల్గొంటున్నా మరియు దానిలోని ఆనందాన్ని చవిచూస్తున్న పిల్లలు చర్చికి తిరిగి రావటంలేదు. అనగా "గూడును వదిలి" అన్నమాట.

ఇంకాపోతే యూత్ పాస్టరులు, చిన్నపిల్లల పాస్టరులను కలిగియున్న చర్చిలు పిల్లల ఆధ్యాత్మిక శిక్షణ గురించి తాము ఆశక్తులము లేదా జవాబు దారులము కాదన్న అవాస్తవాన్ని తల్లిదండ్రులలో కలుగజేస్తున్నాయి. తిరిగి "మేము మీ పిల్లల ఆధ్యాత్మిక శిక్షణ గురించి శ్రద్ధవహిస్తాము. మేము ఈ విషయంగా శిక్షణ పొందిన నిపుణులము", అని చెబుతుంటారు.

ఇప్పుడున్న విధానం వైఫల్యాలను తీసుకువస్తోంది, ఎందుకంటే అది ఎప్పుడూ రాజీపడుతు ఉంటుంది కనుక. తల్లిదండ్రులు తమ పిల్లలు సరదాగా గడిపే చర్చిలకొరకు వెతుకటంతో ఇది మొదలైంది. జానీ అనే కుర్రాడు ఇంటికి వెళుతూ తాను చర్చిలో సరదాగ గడపటాన్ని చూసి తన తల్లిదండ్రులు ఆశ్చర్యపోతుంటారని చెబుతున్నాడు. ఎందుకంటే వారు జానీ చర్చిలో సంతోషంగ చురుగ్గా ఉంటున్నాడంటే అతను ఆధ్యాత్మిక విషయంలో ఆశక్తి చూపుతునట్లుగా భావించారు. వాళ్ళు చాలా తప్పు చేస్తునారు.

విజయాన్ని సాధిస్తున్న పెద్ద పాస్టరులు వారి చర్చి అభివృద్ధిచెందాలని కోరుకుంటూ ఉంటారు. కనుక యౌవనస్తుల మరియు చిన్నపిల్లల కాపరులు పిల్లలు ఆనందించే 'సంబంధిత' కార్య క్రమాలను రూపొందించడములో ఎంతో ఒత్తిడిని ఎదుర్కుంటుంటారు కనుక సిబ్బంది సమావేశమునకు హాజరు కాలేరు. (సంబంధిత అనగా "పిల్లలు పశ్చాత్తాపం పొందుటకు,

సహపాటి పాస్టరు లేదా సహాయ పాస్టరుల అవసరత ఉండదు.

విశ్వసించుటకు, యేసు ఆజ్ఞలకు లోబడునట్లుగా వారిని నడిపించుట"అనే అర్థం నిచ్చే కార్యక్రమాలు కాదు వారు రూపొందించేవి. కేవలం ఇవి సరదాతోకూడుకున్నవి). పిల్లలు ఆ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైతే, అమాయకమైన తల్లిదండ్రులు దానికొరకు డబ్బులు వెచ్చిస్తారు, ఆ విధంగా చర్చి అభివృద్ధి చెందుతుంది.

యౌవనస్థుల సమావేశం యొక్క విజయం, దానికి హాజరయ్యే సంఖ్యనుబట్టి అంచనా వేయబడుతుంది. యౌవనస్తుల కాపరులు అందరిని సమావేశపరచటానికి ఏదో ఒకటి చేయాల్సివస్తుంది, అంటే నిజమైన ఆధ్యాత్మికస్థితికి ఇక రాజీపడటం అన్నమాట. తల్లిదండ్రులు పెద్ద పాస్టర్ల దగ్గరికి వెళ్ళి యూత్ పాస్టరు యొక్క బోర్ కొట్టించే మరియు పిల్లలను ఖండించే ప్రసంగాల గురించి తమ పిల్లలు ఫిర్యాదులు చేస్తున్నారని చెబుతూ ఉంటారు. అటువంటి ఫిర్యాదులు వింటున్న యూత్ పాస్టరులను చూస్తే జాలివేస్తుంది.

కాని యూత్ పాస్టరులు గనుక ఈ గృహమందిరంలో నాయకుడిగా ఉండి, ఆ ప్రకారంగా క్రీస్తు సంఘంలో సభ్యులుగా ఉండటమనేది ఎంత దీవెనకరం. వాళ్ళు సహజంగానే మనుష్యులతో వ్యవహరించే చాకచక్యం కలిగి మనుష్యులతో ఎలా వ్యవహరించాలో ఎరిగి ఉంటారు మరియు యౌవనస్థులు గనుక గొప్ప శక్తి ఉత్సాహం కలిగి ఉంటారు. వారిలో చాలామంది కేవలం యూత్ పాస్టరులుగానే ఉంటారు. ఎందుకంటే సీనియర్ పాస్టరులుగా నిలదొక్కు కోవటానికి తగిన అర్హతలు, నైపుణ్యాలు క్రమంగా పొందాలన్నా నేర్చుకొవాలన్నా ఇదే వారికి తగిన మొదటి మెట్టు. వారిలో చాలామంది గృహ సంఘాన్ని నడిపించే సామర్థ్యం కలిగి ఉంటారు. వారు యౌవనస్థుల కూడికలో చేసే పరిచర్య, అసలైన చర్చిలో జరిగే పరిచర్యకన్నా గృహసంఘాలలోని పరిచర్యకు దగ్గరగా ఉంటుంది. చిన్నపిల్లల పాస్టరు గురించి కూడ ఇదే విధంగా చెప్పవచ్చు, వీరు సీనియర్ పాస్టరుల కన్నా కొన్ని మైళ్ళ ముందు ఉంటారు, గృహ మందిరములో ప్రతి ఒక్కరూ పిల్లలతో పాటు గుండ్రంగా కూర్చుని ఆరాధనలో అందరూ పాల్గొంటూ, చివరకు ఆహారాన్ని కూడ అందరూ కలిసి సమిష్టిగా భోంచేస్తుంటారు. అటువంటి గృహసంఘ సేవ చేయగల శక్తి వీరికుంటుంది.

పిల్లలు మరియు యౌవపస్తులు ***సహజంగానే*** గృహ మందిరములో మంచి శిష్యులుగా తయారు అవుతారు. నిజమైన క్రైస్తవ సహవాసం అనుభవిస్తూ సహవాసంలో పాల్గొనుటకు అవకాశం లభిస్తూ మరియు ప్రశ్నలు వేయుటకు, అన్ని వయస్కుల వారితో స్నేహసంబంధం కలిగి ఉండుటకు, అందరూ కలిసి ఒకే కుటుంబంగా ఉండే అవకాశం కలిగి ఉంటారు. అదే సంస్థాపరమైన సంఘములో అయితే వారు నిరంతరము జరిగే ప్రదర్శనకు హాజరు అవుతున్నట్లుగా ఉంటుంది, అక్కడ జరిగే "వేడుక" లో పాలుపంచుకుంటూ, ఒకవేళ ఏదైన నిజమైన సహవాసమై వున్నట్లయితే దానిని స్వల్పంగా అనుభవిస్తూ కపటధోరణి గురించి అప్పుడప్పుడు హెచ్చరింపబడుతూ, పాఠశాలలోలాగే తనతోటివారితో సంబంధం కలిగి ఉండటాన్ని నేర్చుకుంటారు.

కాని అన్ని వయస్కులవారు కలిసి ఉన్నప్పుడు ఏడుస్తున్న పిల్లల సంగతేంటి?

అలసి పోయిన చిన్నారుల సంగతేంటి?

వారు ఎప్పుడు సంతోషంగా ఉండాలి. వారు సమస్యలను కలిగిస్తున్నప్పుడు వారిని బుజ్జగించుటకు తగిన ఆచరణీయమైన పద్ధతులను చేపట్టాలి. వారికి వినోదం చూపెట్టటానికి వారిని వేరు గదిలోనికి తీసుకెళ్ళాలి. లేదా కాగితం, రంగు పెన్సిల్లు ఇవ్వాలి. గృహ మందిర సంఘ సహవాసంలో, పసిపిల్లల గురించి సమస్యే ఉండదు , ఎందుకంటే వారిని చూసుకొనుటకు ప్రత్యేక శిశుమందిరములు కలవు. సహవాసులు అందరూ వారిని ప్రేమిస్తారు. సంస్థాపరమైన సంఘములో, ఒక శిశువు ఏడ్చినప్పుడు అది ఆరాధన క్రమమునకు ఆటంకముగా ఉండటంచేత, తల్లిదండ్రులకు అది ఇబ్బందిగా ఉండి, క్రొత్త వారు అసమ్మతిని తెలియజేసే చూపులతో తమనే తేరిచూస్తున్నట్లుగా భావిస్తారు. గృహసంఘములలో ఆరాధన జరుగుతున్నప్పుడు ఒక శిశువు ఏడ్చినప్పుడు, ఆబిడ్డ కుటుంబీకులు అందరూ గుమికూడుతారు. దేవుడిచ్చిన ఆ చిన్న బహూమానం గురించి వారు ఏమి అనుకోరు. మాటవినని పిల్లల తల్లిదండ్రులకు, ఇతర తల్లిదండ్రులు వారిగురించి ఎటువంటి శ్రద్ధ తీసుకొనవలెనో దాని గురించి సున్నితంగా చెబుతారు. విశ్వాసులు స్వచ్ఛమైన మరియు తమ గురించి శ్రద్ధతీసుకునే స్వచ్ఛమైన సంబంధం కలిగి ఉంటారు. సంస్థాపరమైన సంఘంలో తరచుగా జరుగుతున్నట్లుగా, ఇక్కడ ఒకరి గురించి ఒకరు వ్యర్థమైన ప్రలాపములు చేసుకోరు. వారు ఒకరినొకరు అర్థంచేసుకొని ప్రేమిస్తారు.

## సంతోషముగా ఉండే పాస్టరులు

రెండు దశాబ్దాలుగా చర్చిలలో పాస్టరుగా పనిచేయటం చేత, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది పాస్టరులతో మాట్లాడిన అనుభవంచేత, అనేకమంది పాస్టరులు నాకు వ్యక్తిగతమైన స్నేహితులుగా ఉండటంచేత, ఆధునిక సంఘంలో ఒక పాస్టరుగా పని చేయటానికి గల అర్హతలు గురించి నాకు కొంత తెలుసని నేను చెప్పగలను. సంస్థాపరమైన ప్రతి సంఘ పాస్టరులాగే నేను కూడ పరిచర్యలోని "చీకటి భాగాన్ని" చవిచూశాను. కొన్ని సందర్భాల్లో అది **చాలా** చీకటిగా ఉంటుంది. వాస్తవంగా దానిని వర్ణించటానికి "మృగప్రాయమైనది" అనే పదాన్ని వాడటం సమంజసంగా ఉంటుంది.

అనేకమంది పాస్టరులు ఎదుర్కొనే నిరీక్షణ సహజంగానే వారిపై ఒత్తిడిని తీసుకొని వస్తాయి, అది చివరకు వారి కుటుంబాలలో సంబంధబాంధ్యవ్యాలను కూడ నాశనంచేస్తాయి. పాస్టర్లు అనేక కారణాలచేత నిరుత్సాహం చెందుతుంటారు. అవి ఏవైన కావచ్చు, రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, ఉద్యోగస్తులు, మనస్తత్వ శాస్త్రవేత్తలు, క్రియాశీలక దర్శకుడు, భవనాలు నిర్మించు కాంట్రాక్టరులు, వివాహాది విషయాల సలహాదారులు, బహిరంగ ఉపన్యాసాలు ఇచ్చువారు, మేనేజరులు, కార్యనిర్వాహకులు ఈ ప్రకారంగా ఎవరైన కారణం అయివుండవచ్చు. క్రీస్తు శరీరంలో ముఖ్యమైన భాగం పొందుటకు ఇతర పాస్టరులతో గట్టిపోటి పడుతు ఉంటారు. తమ వ్యక్తిగ ఆధ్యాత్మిక ఎదుగుదలకు తక్కువ సమయం కలిగి ఉంటారు. అనేకులు తాము తమ వృత్తిలో పడిపోయామని తగిన జీతం పొందటం లేదని భావిస్తారు. వారి సంఘస్తులు వారి క్రింద ఉండే ఉద్యోగస్తులు మరియు వారి ఖాతాదారులు కొన్ని సార్లు ఈ ఖాతాదారులు

మరియు ఉద్యోగస్తులు జీవితాన్ని చాలా క్లిష్టమైన పరిస్థితికి తీసుకొని వస్తారు.

ఈ రెండిటి మధ్య వ్యత్యాసాన్ని గమనిస్తే గృహసంఘపు పాస్టరు పరిస్థితి మెరుగ్గా ఉంది. మొదట ఆయన నిజమైన శిష్యుడిగా ఒక మాదిరికరమైన జీవితాన్ని జీవిస్తున్నట్లయితే అప్పుడు కొన్ని మేకలవంటి వారు మాత్రమే ఆయన సంఘములో ఉండుటకు ఆశక్తి చూపిస్తాయి. వాస్తవంగా అనేక మేకలను దూరముగా ఉంచటానికి ఒక గృహములో కూడుకుంటే చాలు. అప్పుడు అతడు చాలా వరకు సంఘములో గొఱ్ఱెలనే కలిగి ఉంటాడు.

రెండవది, అతడు తన గొఱ్ఱెలన్నిటిని ప్రేమించి, వ్యక్తిగత పునాది మీద వారిని శిష్యులనుగా చేస్తాడు. ఎందుకంటే వారిని పర్యవేక్షించుటకు అతని సంఘంలో కేవలం 12 నుంచి 20దాక పెద్దలు ఉంటారు, అతడు ఒక కుటుంబానికి తండ్రిలాగా భావిస్తూ వారికి తగిన సమయాన్ని ఇస్తూ వారితో నిజమైన సన్నిహిత సహవాసం కలిగి ఉన్నందులకు ఆనందిస్తుంటాడు. నేను ఒక సంస్థకు పాస్టరుగా ఉన్నప్పుడు తరచూ ఒంటరితనం అనుభవిస్తూ ఉండటం నాకు ఇంకా గుర్తు. నా సంఘస్తులతో సన్నిహితంగా మసలలేకపోయాను. నా సన్నిహిత స్నేహబృందంలో వారిని చేర్చుకొన్నందులకు గాను ఇతరులు నాపై కోప్పడుతూ ఉంటారు లేదా నా స్నేహితుల పట్ల అసూయపడుతూ ఉంటారు. ఇతర విశ్వాసులతో కూడ నిజమైన సన్నిహితం కలిగి ఉండాలని కోరుకునేవాడిని, కాని నిజమైన స్నేహితులను సంపాదించడంలో వచ్చే కష్టాలను నేను తట్టు కోలేకపోయాను. ఒక కుటుంబముగా చేర్చబడిన గృహసంఘంలోని సభ్యులు పాస్టరును ఒకవేదికపైన నటుడిగా భావించక దగ్గరిస్నేహితుడిగా భావించి, ఆయనకు అన్నివిషయాలలో సహాయ పడుతు ఉంటారు.

గృహసంఘపు పాస్టరు కాబోయే గృహమందిరాల కాపరులను తీర్చిదిద్దటంలో తన సమయాన్ని వెచ్చిస్తుంటాడు, కనుక సంఘాలు వృద్ధిచెందే సమయం ఆసన్నమైనప్పుడు, నాయకులు దాని చూచుకొనుటకు సిద్ధంగా ఉన్నారు. భవిష్యత్తులో కాబోయే నాయకులుగా ప్రమాణం చేయబడినవారు, తన సంఘంలోని తలాంతులను వేరొక బైబిలు పాఠశాలకు తీసుకెళ్ళుతారేమోనని వారిని కాపు కాయవలసిన అవసరం లేదు.

తన స్థానిక సంఘానికి వెలుపల ఉన్న వేరొక పరిచర్యను అభివృద్ధిచేయుటకు తగిన సమయాన్ని కలిగివుంటాడు, బహుశ అతడు చెరసాలలోను, వ్యక్తిగత శ్రద్ధను తీసుకొనే గృహములలోను పరిచర్యచేసి ఉంటాడు లేదా శరణాగతులు లేదా వ్యాపారస్తుల దగ్గరికి వెళ్ళి సువార్త పరిచర్యలో పాలుపంచుకొని ఉంటాడు. తన అనుభవాన్ని ఆధారం చేసుకొని ఇతర గృహ సంఘములను స్థాపించుటకు తన సమయమును వినియోగించే ఉంటాడు లేదా తన పరిచర్యలో లేపబడిన యవ్వనస్థులైన గృహసంఘపు పాస్టరులకు ఉపదేశించుటకు తన సమయమును వినియోగించుతాడు.

ఆదివారపు ఉదయకాల ఆరాధన జరిపించువానిగా ఉండుటలో ఎటువంటి ఒత్తిడిని ఎదుర్కొనడు. ఆధ్యాత్మిక స్థితిలో వివిధస్థాయిలలో ఉన్న తన సంఘ సభ్యులందరినీ తన ప్రసంగం ద్వారా ఎలా తృప్తిపరచగలను అని అతడు అనుకోడు, శనివారము రాత్రి చెప్పబోయే

ప్రసంగం కొరకు సిద్ధపడవలసిన అవసరం అతనికి ఎప్పుడూ ఉండదు.[18] పరిశుద్ధాత్ముడు కూడుకొన్న ప్రతి ఒక్కరినీ వాడుకునే విధానము మరియు వారి తలాంతులను వినియోగించేలా వారిని ప్రోత్సహించే వైనం చూస్తూ ఆనందిస్తాడు అతడు సమావేశమునకు హాజరు కాకపోయిననూ, ప్రతి ఒక్కటి ఒక క్రమమైన పద్ధతిలో చక్కగా జరిగిపోతుంటుంది.

అతనికి భవనం గూర్చిన ఆశలు వుండవు, మరియు దానిని నడుపుటకు అతని దగ్గర ఉద్యోగస్తులు ఉండరు.

ఇతర స్థానిక పాస్టరులతో పోటీపడవలసిన అవసరత ఉండదు. అతని జీవితాన్ని కష్టాలుపాలు చేసే "సంఘసమితి" అతని సంఘంలో ఉండదు. రాజకీయ అంతర్యుద్ధం సంఘాలలో సర్వసాధరణమైపోవటానికి కారణం అదే.

క్లుప్తంగా చెప్పాలంటే, అతడు ఏవిధంగా ఉండాలని దేవుడు పిలిచాడో ఆవిధంగానే ఉండగలడు, మరియు క్రైస్తవ సంస్కృతి అతనిపై ప్రభావం చూపదు. అతడు ఒక పెద్ద నటుడు కాడు లేదా ఒక కంపెనీకి అధ్యక్షుడు కాడు లేదా అతడు అన్నిటికి కేంద్ర బిందువు కాదు. అతడు శిష్యులను తయారు చేయువాడు మరియు పరిశుద్ధులను సిద్ధ పరచువాడు.

## సంతోషంగా ఉండే గొఱ్ఱె

బైబిలు ప్రకారంగా ఉండెడి నిజమైన గృహసంఘంలో జరిగే ప్రతి అంశాన్ని నిజమైన విశ్వాసులు స్వీకరిస్తారు వాటిపట్ల ఆనందిస్తారు.

నిజమైన విశ్వాసులందరూ ఇతర విశ్వాసులతో మంచి సంబంధం కలిగి ఉండాలని కోరుకుంటారు. ఎందుకంటే దేవుని ప్రేమ అందరి హృదయాలలో విస్తారముగా కురిపించ బడుతున్నది. అటువంటి సంబంధాలు గృహసంఘములలో ఒక భాగం. దీనినే బైబిలు **సహవాసం** గా పిలుస్తున్నది. అనగా ఇతర సొదరసోదరీమణులతో సఖ్యతగా ఉండటం మరియు విశ్వాసులు ఏదైతే చేయగలరో దానిని వారు చేయగలిగే మంచి పరిసరాన్ని గృహసంఘం కలిగిస్తున్నది, అది క్రొత్తనిబంధనలోని అనేక లేఖనభాగములలో కనబడుతుంది. గృహసంఘ ఏర్పాటులో విశ్వాసులు ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ఉత్సాహపరుచుకుంటూ, బోధించుకుంటూ, ఓదార్చుకుంటూ సేవచేస్తూ, ప్రార్థించుకుంటూ ఉంటారు. ఒకరిపట్ల ఒకరు ప్రేమకలిగి మంచి కార్యములు చేస్తూ ఒకరితో ఒకరు తమ పాపములను ఒప్పుకుంటారు. ఒకరి భారాన్ని ఒకరు మోస్తారు. సంగీతములతోను, కీర్తనలతోను ఆత్మసంబంధమైన పాటలతోను

[18] చాలా మంది పాస్టరులు, దేవుని పిలుపు కలిగి ఉన్నను మరియు శ్రద్ధాశక్తులు ఉన్న దైవసేవకులైనప్పటికీ వారు మంచి ప్రసంగీకులుగా ఉండరు. అటువంటి వారి ప్రసంగాలు విసుగు పుట్టిస్తుంటాయి లేదా అప్పుడప్పుడు విసుగుపుట్టిస్తుంటాయి అని చెప్పటానికి కఠినంగా ఉందా? ఈ విధమైన విసుగు కలిగించే ప్రసంగాలు చెప్పే పాస్టరులు చాలా సందర్భాల్లో మంచి సంభాషణకర్తలుగా ఉంటారు. వారితో సంభాషించే ప్రజలు ఎప్పుడో గాని విసుగుచెందరు. అందుచేతనే గృహ సంఘాల్లో జరిగే పరస్పర సంభాషణతో కూడిన బోధన ఆశక్తికరంగా ఉంటుంది. ఆశక్తికరమైన ప్రసంగాలు జరిగేటప్పుడు సమయం చాలా త్వరగా గడిచిపోతుంటుంది. ఈ గృహసంఘాల పాస్టరులు తాము విసుగుపుట్టిస్తున్నామా అన్నదాని గురించి చింతించ నక్కర లేదు.

ఒకనికి ఒకడు బోధించుకుంటారు. సుఖదుఃఖాలలో ఒకరికొకరు పాలుపంచుకుంటారు. సంస్థాపరమైన సంఘములలోని ఆదివారపు సమయములో పాల్గొను విశ్వాసుల మధ్య ఇలాటి పరస్పర అవగాహన సహకారాలు ఉండవు. ఒక గృహ సంఘపు సభ్యుడు నాతో ఈలాగ అంటున్నాడు, "మా సంఘసభ్యుడు ఎవరైన జబ్బుపడితే ఒక అపరిచితుల ఇంటికి భోజనం పట్టుకెళ్లను, ఎందుకంటే భోజన పరిచర్యను నేను అంగీకరించాను కాబట్టి. నేను మామూలుగానే నేను ఎరిగిన ప్రేమించిన వారికే భోజనం తీసుకెళతాను.

నిజమైన విశ్వాసులు ఒకరి విషయాలు ఒకరు పట్టించుకోవటం పరస్పర సంబంధం కలిగి ఉండటం ఇష్టపడతారు. చర్చిలో ఏళ్ళతరబడి, ఊరకనే ఏ చలనము లేకుండా స్థబ్దుగా కూర్చుని, నిరర్థకమైన, సంబంధం లేని ప్రసంగాలను వినటమనేది వారి ఆత్మీయస్థితిని పరిజ్ఞానాన్ని అవమాన పరుస్తున్నది. దాని బదులుగా దేవుని గురించి మరియు ఆయన వాక్యము గురించి వారు పొందిన విషయ పరిజ్ఞానాన్ని ఇతరులతో పంచుకునే అవకాశం రావాలని వారు కోరుకుంటూ ఉంటారు. అయితే గృహసంఘాలు అట్టివారికి అవకాశం ఇస్తుంది. సాంప్రదాయాల కట్టుబాట్ల కన్నా బైబిలుపరమైన మాదిరిని అనుసరిస్తూ ప్రతి ఒక్కరు "మీరు కూడి వచ్చునప్పుడు ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు; మరియొకడు బోధింపవలెనని యున్నాడు; మరియొకడు తనకు బయలు పరచబడినది ప్రకటన చేయవలెనని యున్నాడు; మరియొకడు భాషతో మాటలాడవలెనని యున్నాడు; మరియొకడు అర్థము చెప్పవలెనని యున్నాడు. సరే సమస్తము క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి (1కొరింథీ 14:26). గృహ సంఘములలోని సంఘస్తులలో ఒక్కరు కూడ తప్పిపోరు లేదా సంఘస్తులద్వార బహిష్కరించబడరు.

నిజమైన విశ్వాసులు దేవుని చేత సేవలో వాడబడాలని కోరుకుంటారు. గృహ సంఘములో ప్రతి ఒక్కరికి, ఇతరులకు అవకాశం వస్తుంది, సేవా బాధ్యతను అందరూ పంచుకుంటారు, కనుక సంస్థాపరమైన సంఘములోని సభ్యులకు సేవపట్ల వారి హృదయంలో రేగే మంటను వీరు ఎరుగరు. యూదా 1:12లో "ప్రేమవిందు" గురించి లేఖనములు సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ, ఈ సమిష్టి విందులో పాలు పంచుకొనుటకొరకు తమ ఆహారం తీసుకొనివస్తారు. అనేక గృహ మందిరాల్లో అవలంభించే ఈ పద్ధతి నిజమైన పస్కపండుగ భోజనముగా సిద్ధ పరచబడిన ప్రభురాత్రి భోజనానికి ఒక ఉదాహరణగా ఆచరింపబడుతోంది. నేను ఇదివరకు పాస్టరుగా పనిచేసిన ఒక సంస్థాపరమైన సంఘంలోని కుర్రాడు ప్రభురాత్రి భోజనాన్ని "దేవుని పరిశుద్ధ అల్పాహారం" గా వర్ణించాడు. కాని ఇది అలాటిదికాదు, ఆరాధన సమయంలో ఆ కొద్ది క్షణాలు క్రొత్తవారి మధ్య తీసుకొనే ఆ చిన్ని రొట్టెముక్క, మరియు త్రాగే ఆ కొద్ది ద్రాక్షారసం అనే ఈ పద్ధతి గృహ సంఘాలకు పూర్తిగా భిన్నంగా ఉంది.

గృహ మందిరములో జరిగే ఆరాధన చాలా నిరాడంబరంగా, యదార్థంగా అందరూ కలసి పాలుపంచుకున్నట్లుగా ఉంటుంది. అంతేకాని అది ఒక ప్రదర్శనలాగా ఉండదు. నిజమైన విశ్వాసులు దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించుటకు ఇష్టపడతారు.

## సిద్ధాంతాల సమానత మరియు సహనం

చిన్న సంఘాలు ఆకస్మికంగా నిర్వహించే బహిరంగ కూడికలలో, బోధన భాగమంతా చదవగలిగే వారిచేత ముందుగానే సూక్ష్మంగా పరిశీలించబడుతుంది. ఒకరినొకరు ఎరిగి ప్రేమిస్తున్న సోదరసోదరీమణులు తమ సిద్ధాంతాలకు భిన్నంగా ఉండే సంబంధిత అంశములను పరిశీలించుటకు ఆసక్తిచూపుతారు, ఆ విషయంలో వారు ఒక ఏకాభిప్రాయానికి రాకపోయినప్పటికీ వారి మధ్య ఉన్న ప్రేమ వారిని ఇంకా కలిపే ఉంచుతుంది. అంతేకాని వారి సిద్ధాంతాలవలన అది సాధ్యంకాదు. సంఘ పెద్ద/కాపరి/నాయకుడు అందరూ కూడి ఉన్న ఆ సంఘంలో ఏ వ్యక్తి చేసిన బోధైన అది ఎవరిచేతనైన సరే ప్రేమపూర్వకంగానే పరిశీలించబడాలి. ఎందుకనగా ఆయన ప్రతి ఒక్కరిలో నిలిచి ఉన్నాడు (1యోహాను 2:27) బైబిలుపరమైన మాదిరిలో ఉన్న తప్పులుదిద్దే విధానాలు, దానిని సిద్ధాంతానుసారంగ తప్పు అవకుండా ఆపటానికి సహకరిస్తుంది.

సంస్థాపరమైన ఆధునిక సంఘాలలోని నిబంధనలకు ఇది పూర్తిగా వ్యతిరేకం, ఇక్కడ సంఘ సిద్ధాంతం ఆదిలోనే స్థాపించబడింది అది మార్చబడదు. కాబట్టి తప్పుడు సిద్ధాంతాలు అస్పష్టంగా ఉండి వాటిని అంగీకరించటానికి అవి ఒక లిటమస్ (Litmus) పరీక్ష లాగా తయారయ్యాయి. ఈ కారణం చేత ప్రసంగంలోని ఏవైన అంశములు నచ్చకపోతే సంఘస్థులు సంఘంలో నుంచి నిష్క్రమించి "తమ భావాలతో ఏకీభవించే విశ్వాసులతో" కలిసి తాత్కాలికమైన సంఘంగా కూడుకుంటారు. తమ మధ్య ఉన్న అభిప్రాయబేధాలు గురించి పాస్టరుతో చర్చించినా లాభం లేదని వారికి తెలుసు. తన ఆలోచనాధోరణిని అతడు మార్చుకోవటానికి సమ్మతించబడినప్పటికీ సంఘంలోని అనేక మందికి దానిని దాచవలసివస్తుంది. అదేవిధంగా తన శాఖలోని పై అధికారులనుంచి కూడ దానిని దాచవలసి ఉంటుంది. ఈ సంస్థాపరమైన సంఘములలోని సిద్ధాంతాల వ్యత్యాసాలు, విధానాలు పాస్టరులను ప్రపంచంలోని పరిణితిచెందిన రాజకీయ నాయకుల జాబితాలోకి చేరుస్తున్నాయి మరియు అస్పష్టమైన భావాలతో మాట్లాడే ఈ ప్రసంగీకులు, వివాదమును రేపు ఏ అంశమునైనా గాని దానిని చెప్పటం మానుకుంటారు ఆ విధంగా తాము ఆ సంస్థలోనే ఉన్నామనే భావనను ప్రజలలో కలిగిస్తారు.

## నవీన ధోరణి

ఆశక్తికరమైన విషయమేమిటంటే, శిష్యులను తయారుచేయటంలో చిన్న సంఘాలకున్న విలువను గుర్తించి, అనేక సంస్థాపరమైన సంఘాలు తమ సంస్థ తరహాలోనే ఆ సంఘాల నిర్మాణమును చేపడుతున్నారు. మరికొన్ని సంఘాలు ఇంకాస్త ముందుకువెళ్ళి, తమ ప్రధానాంశములను ఈ చిన్న సంఘముల మీద నెలకొల్పుకొని, అవి తమ పరిచర్యకు చాలా ముఖ్యమైనవిగా భావిస్తుంటారు. ఈ చిన్న సంఘాలకు ఇచ్చే ప్రాముఖ్యతతో పోలిస్తే పెద్ద పెద్ద "స్తుతి కూటాలు" రెండవ స్థానంలో ఉన్నాయి. సరైన దిశలో వెళ్ళుటకు కొన్ని సాధనములు కలవు, దేవుడు అటువంటి సాధనములను దీవిస్తాడు. ఆయన చిత్తానికి మనం

నడుచుకునే స్థాయినిబట్టి ఆయన దీవెనలు మనపై ఉంటాయి. వాస్తవంగా, "ఈ చిన్న సంఘాలు" శిష్యులను తయారుచేయుటకు వీలు కల్పించటంలో వ్యవస్థీకరించబడిన ప్రామాణికమైన సంఘాల కన్న వీటి నిర్మాణం మెరుగ్గావుంది. ఇవి గృహ మందిరము మరియు సంస్థాపరమైన సంఘాల సిద్ధాంతాలను రెండిటిని కలుపుకొని రెండిటి మధ్య నిలుస్తుంది.

ఈ చిన్న సంఘాలను కలిగి ఉన్న ఆధునిక సంస్థాపరమైన సంఘాలను, నేటి గృహసంఘాలతోను మరియు ఆది సంఘాలతోను ఏవిధంగా పోలుస్తాము? వాటిమధ్య కొన్ని వ్యత్యాసాలువున్నాయి. ఉదాహరణకు సంస్థాపరమైన సంఘాల పరిధిలోని ఈ చిన్న సంఘాలు, దురదృష్టవశాత్తు కొన్నిసార్లు, సంస్థాపరమైన సంఘాలలోని తప్పుడు విధానాలను అనుసరిస్తాయి, మరిముఖ్యంగా సీనియర్ పాస్టరులు  సంఘాలు విస్తరింపబడాలి అన్న ఉద్దేశ్యంతో ఈ చిన్న సంఘాలను ప్రారంభించారు.  అవి ఆ ఉద్దేశ్యాన్ని జయప్రదం చేస్తున్నాయి. అతడు తన సొంత లక్ష్యాల కొరకు ప్రజలను వాడు కుంటాడు. ఆ ప్రణాళిక నెరవేర్పునకు ఈ చిన్న సంఘాలు అనుకూలంగా ఉన్నాయి. సంఘం అభివృద్ధి చెందుతున్నచో ఈ చిన్నసంఘ నాయకులు దానిని తమసొంతం చేసుకునే దుర్బుద్ధిని సాతానుడు ఎక్కడ వారి హృదయాల్లో ఉంచుతాడోనన్న భయం చేత, తల్లి సంఘం పట్ల వారికున్న భయభక్తులను బట్టే వారిని ఎంపిక చేస్తాడు తప్ప వారికి తగినంత ఆత్మీయవరాలు కాని, ఉజ్జీవంకాని ఉన్నదా లేదా అన్నది పరిశీలించరు. ఈ విధానం చిన్న సంఘాల శక్తి సామర్థ్యాలను ఆటంకపరుస్తోంది. సరిగ్గా వ్యవస్థీకరించబడిన ఇతర సంఘాలలో కూడ ఇదే జరుగుతోంది, వారు నిజమైన పిలుపును కలిగివున్న ఆసక్తిగలవారిని వేదపాఠశాలలకు లేదా కళాశాలలకు బోధించుటకై పంపించివేస్తున్నారు. ఆత్మీయవరాలు కలిగి ఉన్న సంఘ సభ్యులను తప్పుదోవపట్టిస్తున్నారు. వారిని శిష్యులుగా చేసే ఉద్యోగంలో ఉంచక, బోధనా సంస్థలలో ఉంచుతున్నారు.

ఈ సంస్థాపరమైన సంఘాలకు అనుబంధమైన ఈ  చిన్న సంఘాలు అప్పుడప్పుడు సహవాస సంఘాలకన్నా కాస్త ఎక్కువగానే అభివృద్ధిచెందుతుంటాయి. వీటిలో శిష్యులను తయారుచేయు పరిచర్య జరగదు. ఆదివారపు ఆరాధన సమయంలో ప్రజలు ఆత్మవశులవటం ప్రారంభించగానే ఈ చిన్న సంఘాలు ఆదివార ఆరాధన క్రమము పునరావృతం కాకూడదన్న తలంపుతో దేవుని వాక్యం మీద దృష్టి నిలపక ఇతరత్ర వాటికి ప్రాధాన్యత ఇస్తుంటారు.

సంస్థాపరమైన సంఘాల క్రింద ఉన్న ఈ చిన్న సంఘాలు కొన్నిసార్లు సంఘ సిబ్బందిలోని ఒకరి ద్వార వ్యవస్థీకరించబడుతాయేతప్ప ఆత్మద్వార ఉద్భవించవు. అవి చర్చి చేపట్టిన అనేకమైన కార్యకలాపాలలో ఒక విభాగం క్రిందికి వస్తాయి. ప్రజలు వారి వారి వయస్సును బట్టి, సంఘంలో వారికున్న హోదానుబట్టి, వారి వెనుక ఉన్న స్థితిగతులను బట్టి, వారి ఆశక్తినిబట్టి, వైవాహిక స్థితి లేదా వారు ఉన్న స్థలాన్నిబట్టి ఒక సంఘంగా ఏర్పాటుచేయబడతారు. కొన్ని సంధర్భాల్లో గొఱ్ఱెలతో మేకలుకూడ చేర్చబడే అవకాశం ఉంది. ఈ లోకానుసారంగా ఏర్పరచబడిన ఈ సంఘంలో విశ్వాసులమధ్య చిన్న చిన్న భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒకరినొకరు ప్రేమించుకోవటం జరగదు ఆవిషయంలో సంఘం సహాయపడదు.  ఆది సంఘంలో యూదులు

యూదులు కానివారు కలసి ఉన్నారన్న సంగతిని గుర్తుచేసుకుందాం. వారు తమ భోజనాన్ని క్రమంతప్పకుండ కలసి పంచుకునేవారు, ఆ విధానం యూదుల సాంప్రదాయంలో నిషేదించబడినప్పటికీ దానిని కొనసాగించేవారు. ఎంత గొప్ప నేర్చుకొనే అనుభవం అది! ప్రేమతో నడుచుకొనుటకు ఎంత మంచి అవకాశం! సువార్తలో ఉన్న ఆ గొప్ప శక్తిని గురించి ఎంత మంచి సాక్ష్యాలు! కనుక చిన్న సంఘాలద్వార విజయం సాధించుటకు ప్రతిఒక్కరినీ వారివారి స్థితిగతులనుబట్టి ఒక సంఘంగా విభజించవలెనన్న ఆలోచన మనకు ఎందుకు వస్తున్నది?

చిన్న సంఘాలను కలిగి ఉన్న ఈ సంస్థాపరమైన సంఘాలు అదేవిధమైన ఆదివారపు ఉదయారాధన పద్ధతిని కొనసాగిస్తుండగా, ప్రేక్షకులు తమకు ఇష్టమైన వ్యక్తి చేసే ప్రదర్శనను తిలకిస్తున్నట్లుగా చూస్తుంటారు. చర్చిలో 'నిజమైన' ఆరాధన జరుగుతుండగా తమ ఆరాధన యధార్థమైనది అది ఎంతో ముఖ్యమైనది అని తెలుపుటకు చిన్న సంఘంలోని వారిని ఆరాధన కార్యక్రమంలో పాల్గొనుటకు అనుమతించరు. ఆకారణంచేత ఆరాధనకు హాజరైన సభ్యులు చాలామంది చిన్న సంఘాల కార్యకలాపాలలో పాలుపంచుకునే అవకాశం వచ్చిననూ ఆపని తమ ఇష్టాయిష్టాల మీద ఆధారపడి ఉన్నదని భావించటంచేతనేమో ఆపని పట్ల ఆశక్తి చూపరు. తాము ఎంతో ప్రాముఖ్యమైన ఆదివార ఆరాధనకు హాజరవుతున్నాము అన్న తృప్తిని కలిగి ఉంటారు. కనుక ఈ చిన్న సంఘాల ఆరాధన కార్యక్రమమునకు ఏదో కాస్త ప్రాధాన్యతను ఇస్తారేతప్ప, పెద్దసంఘం యొక్క ఆరాధనకు ఇచ్చేంత ప్రాముఖ్యతను ఇవ్వరు. నిజమైన సహవాసాన్ని, శిష్యత్వాన్ని, ఆత్మీయ ఎదుగుదలను పొందే అవకాశం చేజారిపోతోంది. తప్పుడు వర్తమానం అందించబడుతోంది, ఈ వ్యవస్థీకరించబడిన ఆరాధన ఇంకా ఎప్పటిలాగే కొనసాగుతోంది.

## అనేక బేధములు

చిన్న సంఘాలను కలిగి ఉన్న ఈ పెద్దసంఘాల భవనాలు ఇంకా పిరమిడ్ ఆకృతిలోనే నిర్మించబడుతున్నాయి, అందులోని పదవీ క్రమములో ఉన్న సభ్యులకు తాము ఏస్థానములో ఉన్నామో ఎరుగుదురు. ఉన్నత స్థానంలోని వ్యక్తులు తమను తాము"పరిచారకులు"గా పిలుచుకుంటారు, కాని వారు తరచుగా అధికారిక నిర్ణయాలు తీసుకొనే ఉన్నత అధికారులుగా ప్రవర్తిస్తుంటారు. చర్చి విస్తరించుకొద్దీ, తన మందలోని సభ్యులకు, పాస్టరుకు మధ్య దూరం పెరుగుతూ ఉంటుంది. అతను అచేతనావస్థలో గనుక ఉండినచో అతనిని నీవు సత్యాన్ని ఒప్పించగలిగితే, అతను నిజమైన పాస్టరు అయివుంటే, తాను ఒక చిన్న సంఘానికి పాస్టరుగా ఉన్నప్పుడే ఎంతో సంతోషంగా ఉండేవాడినని ఒప్పుకొనేవాడు.

అదేవిధంగా చిన్న సంఘాలను కలిగి ఉన్న ఈ సంస్థాపరమైన సంఘాలు ఇంకా మతగురువు, సామాన్యులు అనే విభజనను కలిగి ఉన్నాయి. చిన్న సంఘాల నాయకులు ఎప్పుడూ జీతం చెల్లించబడుతున్న గురువులకు క్రింది ఉద్యోగస్తులుగా మసలుకుంటారు. చిన్న సంఘాల నాయకులకు పూర్తి అధికారం ఇచ్చుటకు సంశయిస్తున్నందున, వారి బైబిలు

పాఠాలు, మతగురువులచే అమోదించబడేవి లేదా వారు ఇచ్చిన పాఠాలే వీరు చెప్పాల్సివచ్చేది. చిన్న సంఘాలవారు ప్రభురాత్రి భోజనం ఇచ్చుటకుగాని లేదా బాప్తిస్మం ఇచ్చుటకుగాని అనుమతించబడరు. ఈ పవిత్రమైన కార్యాలు చేయుటకు పట్టబద్రులైన యోగ్యతకలిగిన శ్రేష్టమైనవర్గానికి మాత్రమే కేటాయించబడ్డాయి. తమ సంఘంలో వృత్తిపరమైన పరిచర్యకు పిలవబడినవారు, ఈ ఉన్నత వర్గంలో చేరి 'నిజమైన' పరిచర్య చేయుటకు, మరియు అర్హతకలిగి ఉండుటకు ఏ వేదపాఠశాలకో లేదా కళాశాలకో వెళ్ళవలసి ఉంటుంది.

ఈ సంస్థాపరమైన సంఘ ఆధీనంలోని చిన్న సంఘాల ఆరాధన కొన్నిసార్లు చిన్న చర్చిలో జరిగే ఆరాధనలాగే ఉంటుంది, ఆరాధన **60** లేక **90** నిముషములకంటే మించదు. ఒక వ్యక్తి తనకివ్వబడిన తలాంతులతో స్తుతి ఆరాధన నడిపించగా మరియొక వ్యక్తి తన తలాంతు ద్వార అధికారులచే అమోదించబడిన పాఠాన్ని బోధిస్తాడు. ఆత్మ ఇతరులను వాడుకొనుటకు, వరాలను పంచుటకు, పరిచర్యను అభివృద్ధి చేయుటకు అవకాశం తక్కువ.

ఈ చిన్న సంఘాల పట్ల ప్రజలు పెద్దగా మొగ్గుచూపరు, వారు సంఘానికి అప్పుడప్పుడూ హాజరవుతుంటారు, ఈ సంఘాలు తాత్కాలికంగా కొన్నిసార్లు ఏర్పాటుచేయబడుతుంటాయి కనుక సంఘాలలో ఉన్న ఆత్మీయ లోతు గృహమందిరంలో ఉన్న దానికన్నా తక్కువగావుంటుంది. ఇంకొక చర్చి కూడికతో వారాంతమున జనముతో కిటకిటలాడకుండు నిమిత్తం ఈ చిన్న సంఘాలు వారం మధ్యలో కూడు కుంటూవుంటాయి. అందుచేత వారం మధ్యలో జరుగు ఈ చిన్న సంఘ కూడికలకు హాజరయ్యేవారి కోసం ఆ సభ 2గం॥ కంటే మించకూడదన్న కాలపరిమితి కలదు మరియు బడికి వెళ్ళే పిల్లలు గల వారికి అదేవిధంగా చాలా దూరం నుండి ప్రయాణమై రావలసినవారికి నిషేధం కలదు.

సంస్థాపరమైన సంఘాలు ఈ చిన్న సంఘాల పరిచర్యను చేయాలనుకున్నప్పుడు దానికి తగిన భవన నిర్మాణంకోసం కూడా డబ్బును వృదా చేయవలసి వస్తుంది. వాస్తవంగా ఈ చిన్న సంఘాల కార్యక్రమాలు ప్రజలను సంఘానికి చేరుస్తున్నట్లయితే, భవన సముదాయమునకై మరియెక్కువ డబ్బు వృధా అయ్యేది. ఇంకాపోతే సంస్థాపరమైన సంఘ ఆధీనంలో ఉన్న చిన్న సంఘాలకు వాటిని నడిపించుటకుగాను జీతానికి పనిచేసే మరియొక ఉద్యోగి అదనంగా కావలసివస్తుంది. అనగా మరియొక చర్చి కార్యక్రమాలనిమిత్తం అదనంగా మరికొంత డబ్బు ఖర్చుచేయవలసి వస్తుంది.

అన్నిటికన్న విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సంస్థాపరమైన సంఘ కాపరులకు వ్యక్తిగతంగా శిష్యులను తయారు చేయుటకు చాలా పరిమితులున్నాయి. వారికున్న అనేక భాధ్యతలవలన వారు పనిలో నిమగ్నమై విరామము లేకుండా ఉండటంచేత ఒకొక్కరిని శిష్యులుగా చేయుటకు వారికి సమయమే ఉండదు. వారికి చేత అయ్యిందల్లా ఈచిన్న సంఘాల నాయకులను శిష్యులుగా చేయటం, కాని అదికూడ నెలకు ఒకసారి జరుగుకూడికకే పరిమితమైపోయింది.

ఇదంత దేనికి చెబుతున్నానంటే, నా ఉద్దేశ్యంలో గృహ సంఘాలు చాలా వరకు

బైబిలుపరంగా ఉంటాయి. అదేవిధంగా శిష్యులను తయారు చేయటంలో మరియు ఎక్కువ మంది శిష్యులను చేయటంలో, అలాగే శిష్యులను తయారుచేయువారిని సిద్ధపరచటంలో ఎంతో శక్తివంతంగా పనిచేస్తాయి. ఏమైనప్పటికీ నా ఉద్దేశ్యం అనేక సంవత్సరాలుగా పాతుకుపోయిన చర్చి సాంప్రదాయాలను అంత త్వరగా మార్చలేవని గ్రహించాను. కనుక శిష్యులను తయారుచేసే విషయంలో బైబిలు సూచించే మాదిరిని అవలంభించుటకు ఏదైన ఒకటి చేయుమని సంస్థాపరమైన సంఘాల కాపరులను అర్థించాను.[19] వారు కాబోయే నాయకులను శిష్యులుగా చేయుటకు మరియు చిన్న సంఘాల పరిచర్యను గూర్చి ఆలోచించగలిగివుండవచ్చు, చర్చి మూసివేసి "ఆదిసంఘ ఆదివార ఆరాధనను" గృహములో చేస్తు మరియు అందరు ఒక గృహములో తమ భోజనం చేస్తు, మొదటి మూడు శతాబ్దాల కాలంలో క్రైస్తవులు చేసిన విధంగా చేయవచ్చు.

పాస్టరులు తమ సంఘపరిధిలో ఉన్న చిన్నసంఘాలలో కొన్నిటిని గృహసంఘాలుగా మారుటకు అనుమతించి, అది ఇచ్చే ఫలితాలను గమనించి చూడాలి. ఈ చిన్న సంఘాలు గనుక బలముగా ఉండి దేవునిచేత పిలవబడిన కాపరి/పెద్ద/నాయకుడు ద్వార నడిపించబడుచున్నచో వారు దానిని తమ సొంతంగా నడిపించగలరు. ఏదానితో సంబంధంలేని కొత్తగా స్థాపించబడిన సంఘానికి తల్లిసంఘంతో అవసరమున్నట్లుగా కాక ఈ సంఘానికి తల్లి సంఘముతో అవసరం ఉండదు. ఈ సంఘాలను స్వతంత్ర ప్రతిపత్తిగల సంఘాలుగా ఎందుకు చేయకూడదు?[20] తల్లి సంఘానికి వెళ్ళేసంఘస్థుల డబ్బు గృహమందిర పాస్టరు పోషణకు ఇవ్వబడుతాయి.

గృహసంఘాలను గూర్చిన నాబలమైన వాదనను చూస్తే సంస్థాపరమైన సంఘాల గురించి మంచిచెప్పుటకు ఏమీలేదని అర్థమా? ఏమాత్రం కాదు. ఈ సంస్థాపరమైన సంఘాలలో క్రీస్తుకు విధేయత చూపే శిష్యులు తయారుచేయబడు విధానమునుబట్టి వాటిని సత్కరించాలి. కాని క్రీస్తు మనముందుంచిన లక్ష్యాన్ని చేరుకోవటానికి కొన్నిసార్లు ఈ అభ్యాసాలు మరియు విధానాలు మనకు సహాయపడటంకన్న ఆటంకాలుగా మారుతుంటాయి. కొన్నిసార్లు అవి సంఘకాపరులను నాశనంచేస్తుంటాయి.

## గృహసంఘకూడికలో ఏమిజరుగుతున్నది?

ప్రతి గృహసంఘం ఒకే విధంగా నిర్మించబడదు, వాటిమధ్య అనేక తేడాలు ఉంటాయి. ప్రతి గృహసంఘం దానిసొంతపద్ధతులను మరియు విధానాలను కలిగివుంటుంది

[19] పిచ్చి అన్నపదం గురించి నాకు నచ్చిన నిర్వచనాలలో ఇది ఒకటి. ఒకే పనిని పదేపదే చేస్తూ వేరొక ఫలితం రావాలని ఆశించటం. పాస్టరులు శిష్యులను తయారు చేయటంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉన్నది అన్నదాని గురించి సంవత్సరాల తరబడి బోధిస్తారు, కాని వారు తమ విధానాలను మార్చుకోనంతవరకు, ప్రజలు చర్చికి ఒక మొక్కుబడిగా వస్తూ, ప్రసంగాలు వింటూ పోతుంటారు. పాస్టరుగారు, గతంలో ప్రజలను మార్చలేని విధానాలను మీరు గనుక కొనసాగిస్తూపోతే అవి రాబోవు దినాలలో ప్రజలను మార్చలేవు. మీరు అవలంభిస్తున్న విధానాలను మార్చుకోండి!

[20] ఈ ఆలోచనకు చాలా మంది పాస్టరులు వ్యతిరేకంగా ఉండటానికి గల కారణం ఏమిటనగా వారు దేవుని రాజ్యము కాకుండా తమ సొంత రాజ్యాన్ని నిర్మించుకుంటున్నారు.

-- ఎందుకని సువార్త సేవలో గృహసంఘాలు మరిముఖ్యంగా క్రైస్తవ సంస్కృతి, సాంప్రదాయాలులేని దేశాలలో ఎంతో ప్రభావికంగా ఉంటున్నాయి అనటానికి ఇది ఒక కారణం. గృహసంఘ సభ్యులు మందిరములో ఏమాత్రం సంబంధంలేని తమ పొరుగువారిని మందిరానికి ఆహ్వానించరు. అక్కడ వారికి ఏ మాత్రం సంబంధంలేని కొన్ని సాంప్రదాయాలలో పాల్గొనవలసివస్తుంది. వాళ్ళలో మార్పు తీసుకురావటానికి అనేకమైన అవాంతరాలు వస్తాయి. దానికి బదులుగా వారిని వారి స్నేహితులతో పాటు భోజనానికి ఆహ్వానిస్తారు.

సమిష్టి భోజనం అనునది గృహసంఘకూడికలో ఒక ముఖ్యమైన అంశం. అనేక గృహసంఘాలలో ఆ భోజనం ప్రభురాత్రి భోజనం మాత్రమే అయివుండవచ్చు లేదా ప్రభు రాత్రిభోజనముతో కలిపి ఉండవచ్చు మరియు ప్రతి సంఘం ఆ భోజనంలో ఉన్న ఆధ్యాత్మిక అర్థాన్ని ఏవిధంగా వెలువడించాలి అన్న నిర్ణయంకూడ తీసుకోగలదు. ముందుగానే వివరించినట్లుగా ***నిజమైన*** ప్రభురాత్రి భోజనం ఒక ఆధ్యాత్మిక అర్థాన్ని కలిగి ఉన్న నిజమైన పస్కా భోజనముగా ఆరంభమైనది. ప్రభురాత్రి భోజనమును ఒక భోజనంగా లేదా భోజనంలో ఒక భాగంగా జరుపుకోవటం అనునది ఆది సంఘ విశ్వాసులు కూడుకున్నప్పుడు అనుసరించిన ఒక స్పష్టమైన మాదిరికరమైన విధానము.

> వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, ***రొట్టె విరుచుట యందును*** ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి. మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ***ఇంటింట రొట్టె విరుచుచు, ఆనందంతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి*** (అపొ 2:42,46).

ఆది క్రైస్తవులు కేవలం రొట్టెముక్కలను తీసుకొని వాటిని విరిచి అందరూ కలసి పంచుకుంటూవుండిరి. వాళ్ళసంస్కృతి ప్రకారం ప్రతి భోజన సమయమున ఆవిధంగా జరుగుతూ వచ్చింది. భోజన సమయమున రొట్టెను విరుచుటయందు ఆది క్రైస్తవులు ఏదైన పరమార్థం కలిగివున్నారా? బైబిలు ఖచ్చితంగా చెప్పటంలేదు. అయినను విలియమ్ బార్క్లె తన పుస్తకములో ఇలా వ్రాశాడు, ***ప్రభురాత్రి భోజనం,*** "ఒక కుటుంబమంతా కలిసి లేదా ఒక గృహములో స్నేహితులంతా కలిసి చేసే భోజనం అని, అది ఆవిధంగా ఆరంభమైనది అన్నదాంట్లో సందేహం లేదు కాని ఒక చిన్న రొట్టెముక్క మరియు కొద్దిగ ద్రాక్షారసం యొక్క ఉద్దేశమునకు నిజమైన ప్రభురాత్రి భోజనమునకు ఎటువంటి సంబంధంలేదు. ప్రభురాత్రి భోజనం అనునది వాస్తవంగా ఒక యింటిలో అందరూ చేరి సమిష్టిగా తీసుకునే భోజనం." బైబిలులో పాండిత్యం ఉన్న ప్రతిఒక్కరూ బార్క్లె చెప్పినదానితో ఏకీభవిస్తుండటము చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. సంఘం ఈ విషయంలో దేవుని వాక్యం ఏమి చెబుతోందో దానిని వదిలేసి తమ సాంప్రదాయాలను బట్టే నడుచుకుంటున్నారు!

యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించినదంతా వారి శిష్యులకు బోధించమని వారిని

ఆదేశించాడు, కనుక తన జ్ఞాపకార్థం ఈ రొట్టెను మరియు ద్రాక్షారసమును కలిపి తీసుకొనవలెనని ఆజ్ఞాపించగా, వారు వారి శిష్యులకు కూడా అదే విధంగా చేయవలెనని బోధించి ఉంటారు. సమిష్టి భోజనంలో మనం దానిని ఆచరించవలెనా? కాని పౌలు కొరింథీ సంఘ విశ్వాసులకు వ్రాసినది చదివినప్పుడు, ఆవిధంగా జరిగినట్లుగా చూస్తున్నాము.

> ***మీరందరు కూడి*** వచ్చుచుండగా (ఆయన చర్చి భవనంలో కూడుకునే విషయం గురించి ఇక్కడ చెప్పటం లేదు, ఎందుకంటే ఆ రోజుల్లో చర్చి భవనాలు ఉండేవి కావు) మీరు ***ప్రభువు రాత్రి భోజనము*** చేయుట సాధ్యము కాదు. ఏలయనగా మీరు ఆ భోజనము చేయునప్పుడు ఒకనికంటే ఒకడు ***ముందుగా తన మట్టుకు తాను భోజనము*** చేయుచున్నాడు. ఇందువలన ఒకడు ఆకలిగొనును మరియొకడు మత్తుడవును (1కొరింథీ 11:20-21).

ఆధునిక సంఘాల్లో ప్రభురాత్రి భోజనం ఆచరింపబడుతున్న విధానం గురించి పౌలు మట్లాడి ఉంటే ఆ మాటల్లో భావం ఏవిధంగా ఉండేది? ప్రభురాత్రి భోజనంలో కూడుకున్నవారిలో ఒకడు ముందుగానే భోంచేసి, ఇంకొకడు ఆకలిగా ఉంటూ మరియొకడు త్రాగి మత్తులై ఉండటం లాంటి సమస్యను ఎప్పుడైన విన్నారా? ప్రభురాత్రి భోజనం నిజమైన భోజనంతో కలిపి తీసుకున్నప్పుడే అటువంటివి జరుగుతుంటాయి. పౌలు ఇంకా అంటున్నాడు:

"ఇదేమి? అన్నపానములు పుచ్చుకొనుటకు మీకు ఇండ్లులేవా? దేవుని సంఘమును తిరస్కరించి (పౌలు చర్చి భవనం గురించి వ్రాయటంలేదు కాని ప్రజల కూడికను అనగా దేవుని సంఘాన్నిగూర్చి పేర్కొంటున్నాడు) పేదలను సిగ్గుపరచుదురా? మీతో ఏమి చెప్పుదును? దీనినిగూర్చి మిమ్మును మెచ్చుదునా? మెచ్చను (1కొరింథీ 11:22).

అక్కడ జరుగుతున్నది నిజమైన భోజనం గురించి కాకపోతే పేదలు ఏవిధంగా సిగ్గుపరచబడుతున్నారు? కొరింథీలోని కొంతమంది విశ్వాసులు కూడికకు త్వరగా వచ్చేసి ఇతరుల రాక కోసం ఎదురుచూడక వారి ఆహారాన్ని భుజించిన సంగతిని గూర్చి పౌలు విశదీకరిస్తున్నాడు. ఈ సమిష్టి భోజనములో పాల్గొనుటకు తమ ఆహారాన్ని తెచ్చుకోలేని కొంతమంది పేదవారు, అక్కడికి వచ్చినప్పుడు, వారు అక్కడ ఆకలితో ఉండటమేకాక, వారు ఏమీ తీసుకురాలేదన్న సంగతి స్పష్టమైనది కనుక వారికి చాలా అవమానంగా కూడ ఉంది.

ఇది జరిగినవెంటనే పౌలు ప్రభురాత్రి భోజనం గురించి " దేవుని నుండి తాను పొందిన" ఒకమత సంస్కారముగా ప్రభురాత్రి భోజనం గురించి వ్రాశాడు. (1కొరింథీ 11:23), ప్రభురాత్రి భోజనమును అయోగ్యముగా పుచ్చుకొనుటను గురించి కొరింథీ విశ్వాసులను హెచ్చరించాడు. వారు తమ్మును తాము పరీక్షించుకోనట్లె, వారు వాస్తవంగా బలహీనత, రోగాలు మరియు అకాల మరణం అనెడి తీర్పును తమపైకి తెచ్చుకుంటారు (1కొరింథీ 11:26-32) ఆ తరువాత ఇలా ముగించాడు:

> కాబట్టి నా సహోదరులారా,భోజనము చేయుటకు మీరు కూడి

వచ్చునప్పుడు ఒకనికొరకు ఒకడు కనిపెట్టుకొని యుండుడి. మీరు కూడి వచ్చుట శిక్షావిధికి కారణము కాకుండునట్లు, ఎవడైనను ఆకలిగొనిన యెడల తన యింటనే భోజనము చేయవలెను (1కొరింథీ 11:33-34).

ప్రభురాత్రి భోజన సమయములో జరుగుతున్న అపరాధము ఇతర విశ్వాసుల అవివేకమువలన జరుగుతున్నది. తిరిగి పౌలు సమిష్టి భోజన సమయంలో ఇతరులతో పంచుకోవలసిన తమ ఆహారాన్ని వారే ముందుగా తినటం గురించి వారిని హెచ్చరిస్తున్నాడు. అట్టివారు దేవునిచేత తీర్పుపొందెడి ఆ భయంకర స్థితిని ఎదుర్కోవలసి ఉంటుంది. దీనికి పరిష్కారం చాలా సులభం. ఎవరైన ఒకవేళ ఇతరులకోసం ఎదురుచూడలేనంత ఆకలిగా ఉంటే వారు సమిష్టి భోజనంలో పాల్గొనకముందు కొంచెం తిని రావలెను. ప్రభురాత్రి భోజనం అవ్వని లేదా దానితోపాటు మామూలు భోజనం అవ్వని దానికొరకు వచ్చువారు ,ఆతరువాత వచ్చే వారికోసం కాచుకొని ఉండవలెను.

ఈ లేఖనభాగమంతటిని పరిశీలించినప్పుడు, **ప్రభురాత్రి** భోజనం తీసుకోవటం అనునది, ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమ, సహృధ్భావమును వ్యక్తపరుస్తు **ప్రభువుకు** అనుకూలంగా ఉండులాగున దానిని ఆచరించవలెను అని పౌలు స్పష్టంగా చెబుతున్నాడు.

ఆది సంఘం మతగురువులేకుండానే తమ గృహములో జరుగు సమిష్టిభోజనములో ఒక భాగంగా తీసుకోవటం ఆచరించారన్నది స్పష్టంగా తెలియబడుతుండగా, మనము కూడ ఆవిధంగా ఎందుకు ఆచరించకూడదు?

## రొట్టె ద్రాక్షారసం

ప్రభురాత్రి భోజన పదార్థములు ఏ రీతిగా ఉండవలెను అన్నది మరీ అంత ముఖ్యమైన విషయంకాదు. ఒకవేళ నిజమై ప్రభురాత్రి భోజనమును ఖచ్చితంగా అనుసరించవలెనని ప్రయత్నిస్తున్నట్లయితే, ఏఏ పదార్థములతో ఆ రొట్టె చేయబడినదో మరియు ఏ రకము ద్రాక్షాపండ్లతో అసలైన ద్రాక్షారసం తయారుచేయబడిందో మనం తెలుసుకోవలసి వచ్చేది. (మొదటి కొద్ది శతాబ్దాల వరకు కొంతమంది సంఘకాపరులు ద్రాక్షారసమును నీళ్ళతో కలిపి పలచన చేస్తూవచ్చారు లేదా తప్పుగా ఆచరిస్తూ వచ్చారు).

ప్రాచీన యూదుల  భోజనంలో రొట్టె ద్రాక్షరసం అనునవి చాలా సాధారణమైన పదార్థములు యేసు అత్యంత సాధారణమైనవి దాదాపు ప్రతి ఒక్కరు అనుదినం తీసుకునే ఆహారపదార్థాల గురించి రెండు గూఢమైన అర్థాలను ఇచ్చారు. ఆయన ఇంకొక సంస్కృతిని మరియొక కాలంలో గనుక సందర్శించి ఉంటే, మొదట ప్రభురాత్రి భోజనంలో గట్టి జున్ను, మేకపాలు లేదా కేకులుమరియు అనాసపండు రసం ఉండేవి. కాబట్టి తన శిష్యులతో పాలుపంచుకుంటున్న ఆ సమిష్టి భోజనంలో ఆయన శరీరాన్ని, రక్తాన్ని పోల్చటానికి ఏ ఆహారపానీయములైన చిహ్నాములుగా వాడబడేవి. అందులోని  ఆధ్యాత్మిక తాత్పర్యమే మనకు

ముఖ్యమైనది. మనం ధర్మశాస్త్రాన్ని అక్షరాల పాటించినా, ధర్మశాస్త్రంలోని భావమును మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

సమిష్టి భోజనం అనునది మృతమైన మత సంస్కారముగా ఉండవలసిన అవసరం లేదు. మనం ఇదివరకే చదివినట్లుగా ఆది క్రైస్తవులు "ఏకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు... **ఆనందముతోను** నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి" (అపొ 2:46). ఆ భోజన సమయంలో యేసు చేసిన త్యాగాన్ని మననం చేసుకుంటూ, ఆ ఆహారపదార్థాలను తీసుకుంటున్నప్పుడు గంభీరంగా ఉండాలనుకోవడం సమంజసమే.(1కొరింథీ 11:17-34) లో ప్రభురాత్రి భోజనం తీసుకొనక ముందు ఆత్మపరిశీలన చేసుకోవటం చాలా సముచితమైన విషయం అని కొరింథీ విశ్వాసులను పౌలు హెచ్చరిస్తున్నాడు. ఏ వివాదము విరోధములున్నను అవి భోజనమునకు ముందే పరిష్కరించబడాలి, ప్రతి విశ్వాసి తనను తాను పరీక్షించుకొని తన పాపములను ఒప్పుకోవాలి. పౌలు మాటలలో చెప్పాలంటే "నిన్ను నీవు పరిశీలించు కోవాలి".

## శరీరం ద్వార ఆత్మ ప్రత్యక్షపరచబడుట

ఈ సమిష్టి భోజనం అనునది ఆరాధన గీతాలతో, బోధనలతో, పరిశుద్ధాత్మ వరాలతో కూడిన ఒక కూడిక ముందు గాని లేక కూడిక తరువాత గాని జరుగును. ఈ విధానం ఏరీతిగా జరిపించవలెనన్నది ఆయా గృహ సంఘాల నిర్ణయముపై ఆధారపడి ఉంటుంది. ఆది సంఘ కూడికలు ఆధునిక సంస్థాపరమైన సంఘ కూడికల కన్న భిన్నమైనవిగా ఉన్నాయి, అన్నది లేఖనముల ద్వార విశదమవుతుంది. మరిముఖ్యంగా 1 కొరింథి 11-14 మనకు ఆది క్రైస్తవులు కూడినప్పుడు ఏమి జరిగింది అన్న దాని గురించి అనేక విషయాలను తెలియచేస్తుంది మరియు నేడు కూడ అదే విధానం అనుసరించటానికి వీలుగాదు అని అనుకోవటానికి ఏ కారణం లేదు. అంతేకాక పౌలు వర్ణించినట్లుగా, ఆది సంఘ కూడికలో సంభవించినది కేవలం చిన్న సంఘాలలో మాత్రమే జరిగినదని అర్థమవుతోంది. పౌలు వివరించిన పెద్ద సభలలో జరగలేదు.

1 కొరింథిలోని ఆ నాలుగు అధ్యాయాలలో పౌలు వ్రాసిన విషయాలన్ని అర్థంకాలేదు అని ఒప్పుకొనే వారిలో నేను మొదటివాడను.అయినను 1కొరింథి 11-14లో వర్ణించబడిన ఆనాటి సంఘ సభ్యులు విశిష్టమైన స్వభావము కలిగియుండటానికిగల కారణం, అక్కడ ఉన్న పరిశుద్ధాత్ముని సన్నిధి మరియు సంఘ సభ్యులద్వార ఆయన ప్రత్యక్షత. ఆయన ప్రతి ఒక్కరికి సంఘ క్షేమాభివృద్ధికోసం వరములనుగ్రహించెను.

పౌలు తొమ్మిది వరములను వ్రాస్తున్నాడు: ప్రవచనము, నానావిధభాషలు, భాషలకు అర్థము చెప్పు శక్తి, బుద్ధివాక్యమును, జ్ఞానవాక్యమును, ఆత్మల వివేచన, స్వస్థపరచువరము, విశ్వాసము, అద్భుతములను చేయు శక్తి. ఈ వరములన్ని ప్రతి కూడికలో ప్రత్యక్షపరచబడుతాయి అని ఆయన చెప్పటంలేదు. కాని, వాటి పనితీరు సాధ్యపడుతుంది అనే అర్థంతో చెబుతున్నాడు. 1 కొరింథీ 14:26లో పరిశుద్ధాత్ముని సాధారణ ప్రత్యక్షతలలో మరికొన్ని సంక్షిప్తముగా చెబుతున్నట్లు కనబడుతోంది.

> సహోదరులారా, యిప్పుడు మీలో ఏమి జరుగుచున్నది? మీరు కూడి వచ్చునప్పుడు ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు; మరియొకడు బోధింపవలెనని యున్నాడు; మరియొకడు తనకు బయలు పరచబడినది ప్రకటన చేయవలెనని యున్నాడు; మరియొకడు భాషతో మాటలాడవలెనని యున్నాడు. సరే; సమస్తమును క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి (1కొరింథి 14:26).

ఈ ఐయిదు సాధారణ ప్రత్యక్షతలు గురించి ఆలోచిద్దాం. తరువాత అధ్యాయంలో కొరింథిలో 12:8-10 లో ఇవ్వబడిన పరిశుద్ధాత్మని తొమ్మిది వరముల గురించి మరి వివరంగా పరిశీలిద్దాం.

చెప్పబడిన అయిదు ప్రత్యక్షతలలో మొదటిది కీర్తనలు. పరిశుద్ధాత్మనిచే ఇవ్వబడిన కీర్తనల గురించి పౌలు ఇతర సంఘాలకు వ్రాసిన రెండు పత్రికలలో క్రైస్తవ సమావేశంలో వాటి విలువను వివరిస్తూ పేర్కొన్నాడు.

> మరియు మద్యముతో మత్తులై యుండకుడి. ఒకనికొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు (ఎఫెసీ 5:18-19).

> సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు,బుద్ధిచెప్పుచు కృపా సహితముగా మీ హృయములలో దేవునిగూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి (కొలస్స 3:16).

కీర్తనలకు ఆత్మీయ గీతములకు మరియు స్తుతిగీతాలకు మధ్య ఉన్న తేడాలు స్పష్టంగా తెలియవు, కాని ముఖ్యమైన విషయం ఏమిటంటే అవి అన్నికూడ యేసు మాటలను ఆధారం చేసుకొని, విశ్వాసులు ఒకరినొకరు బుద్ధిచెప్పుటకు, బోధించుటకు, పరిశుద్ధాత్మనిచే ప్రేరేపించబడిన పాటలై ఉండవలెను. చర్చి చరిత్రలో విశ్వాసులు పాడిన అనేక గీతాలు కీర్తనలు, ఆ విభాగాల్లో ఒకదానికి చెందుతాయి. దురదృష్టవశాత్తు, అనేక ఆధునిక గీతాలు, కీర్తనలు, పరిశుద్ధాత్మనిచే ఇవ్వబడలేదని తెలుస్తుంటాయి.ఎందుకంటే అవి లోతైన భావం కలిగి ఉండవు మరియు విశ్వాసులను హెచ్చరించుటకు,బోధించుటకు తగిన విలువలను కలిగి వుండవు, అదేవిధంగా బైబిలు పరమైన లోతైన భావాన్ని కూడ కలిగి ఉండవు. అంతేకాక గృహసంఘాలలో కూడుకునే విశ్వాసులు, తమలో ప్రతి ఒక్కరిని, సుపరిచితమైన క్రైస్తవ గీతాలు కొత్త పాతవి కలిపి పాడులాగున నడిపించటమే కాక, వారిలో కొంతమందికి ప్రత్యేక గీతాలు అనుగ్రహిస్తాడని అవి అన్నికూడా సంఘ కేమాభివృద్ధికి ఉపయోగపడుతుంటాయని ఆశిస్తుంటారు. వాస్తవంగా

సంఘాలు పరిశుద్ధాత్మనిచే ప్రేరేపించబడిన పాటలు పాడటం అనునది ఎంత ధన్యత!

## బోధన

పౌలు చెప్పిన వాటిలో రెండవది బోధన. ఇది మరియొకసారి, సమావేశంలో పరిశుద్ధాత్మనిచే ప్రేరేపించబడిన బోధ పంచుకోవచ్చని తెలియచేస్తోంది. వాస్తవంగా, ప్రతిబోధ అపొస్తలుల బోధతో సరిపోతుందా లేదా అన్నది పరిశీలించాలి (అపొ 2:42), నేడు మనం కూడ అదేవిధంగా చేయాలి. అయితే సంఘం కూడినప్పుడు ఒకే వ్యక్తి అందరినీ ఆధిపత్యం చేస్తూ ప్రతి వారం అతనే ప్రసంగం చేయాలన్న విషయం క్రొత్త నిబంధనలో ఎక్కడా వ్రాయబడలేదన్న సంగతి గమనించండి.

యెరూషలేము మందిరములో కూడుకున్న ఆ మహా జనసమూహమునకు అపొస్తలులు బోధించారు. సంఘంలోని పెద్దలకు కూడా ఉపదేశించే బాధ్యత ఇవ్వబడిందని మనకు తెలుసు. అంతేకాక కొంతమంది బోధనా పరిచర్యకు పిలవబడ్డారనీ మనకు తెలుసు. పౌలు బహిరంగముగాను మరియు ఇంటింటా ఎన్నో బోధలు చేశాడు (అపొ 20:20). విశ్వాసులు కూడుకున్న చిన్న సమావేశములలో పరిశుద్ధాత్మ అపొస్తలులు, పెద్దలు, బోధకులనే కాక ఇతరులను కూడ బోధించుటకు వాడుకుంటాడు.

బోధనా విషయానికి వస్తే మనము సభలకు మనసొంత బైబిలు తీసుకెళ్ళగల వీలుకలిగి, ఆవిధంగా ఆది సంఘము కంటే కూడ ఈ విషయంలో ఎంతో ప్రయోజనం కలిగి ఉన్నాము. బహుశా బైబిలు అందుబాటులో ఉండటము వలనేమో మనం హృదయ పూర్వకంగా దేవుని ప్రేమించటం మరియు మనలాగే మన పొరుగువారిని ప్రేమించటం అన్న వాటి కంటే కూడా సిద్ధాంతాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇది దేవుని వాక్యం ద్వార మనకు రావలసిన జీవమును దొంగిలిస్తుంది. చిన్న సంఘాలలో జరిగే బైబిలు పఠనం, ఆదివారపు ఉదయారాధన సమయంలోని ప్రసంగంలాగ ఎంతో విసుగు కొడుతూ అసంగతమైనదిగా ఉంటుంది. గృహసంఘ బోధనల ప్రకారం అను సరించటానికి ఇది ఒక మంచి సూత్రం: పెద్దపిల్లలు తమకు బోరు కొడుతున్న విషయాన్ని దాచుకొన్నట్లయితే బహుశా పెద్దలు దానిని దాస్తున్నారు అనుకొవచ్చు. పిల్లలు నిజాన్ని కొలిచే బారోమీటరు లాంటివారు.

## వెల్లడిపరచుట

పౌలు తెలిపిన మూడవ విషయం, "బయలుపరచుట". అనగా దీని అర్థం ఏదైన విషయం సంఘంలో ఒకరికి దేవునిచే బయలుపరచబడటం. ఉదాహరణకు అవిశ్వాసి ఒక క్రైస్తవ సహవాసాన్ని దర్శించినప్పుడు ప్రవచనం ద్వార అతని హృదయరహస్యాలు వెల్లడి చేయబడ్డాయి అన్న దానిగురించి పౌలు పేర్కొంటున్నాడు. అందువలన అతడు "పాపినని ఒప్పుకుంటాడు" "అందరిచేత విమర్శింపబడుతాడు" ఫలితంగా దేవుడు మీలో ఉన్నాడని దేవునికి నమస్కారముచేయును". తిరిగి మనం ఇక్కడ సంఘంలో ఆశించదగిన మార్పుకు కారణం పరిశుద్ధాత్మని సన్నిధి మరియు ఆయన సన్నిధి అక్కడ ఉండటం చేతనే అటువంటి

అనూహ్యమైన సంఘటనలు సంభవించాయి అన్నది చూస్తున్నాం. ఆది సంఘం యేసు చేసిన వాగ్దానాన్ని నిజంగా విశ్వసించారు, అది "ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను". యేసు వారిమధ్య ఉన్నట్లయితే, అద్భుతాలు జరుగుతాయి. అప్పుడు వారు "దేవునియొక్క ఆత్మవలన ఆరాధించుచు" (ఫిలిప్పు 3:3).

ప్రవచనం గురించి క్లుప్తంగా చెప్పాలంటే అది మనుష్యుల హృదయరహస్యాలను వెల్లడిచేస్తుంది. అయితే ఇతరవిషయాల గురించి కూడ స్వప్నాలు లేదా దర్శనాల ద్వార వెల్లడి చేయ బడుతుంది (అపొ 2:17).

## భాషలు మరియు వాటికి అర్థము

భాషలు వాటి కర్థం చెప్పటం అనెడి రెండు వరాల గురించి పౌలు తన నాల్గవ విషయంలో చెబుతున్నాడు. కొరింథీలో ఆత్మీయ వరాలు స్వల్పంగా ఉండి భాషలు దుర్వినియోగం చేయబడుతుండేవి. సంఘం కూడుకొని ఉన్నప్పుడు ప్రజలు భాషలతో మాట్లేడేవారు, కాని వాటికి అర్థం చెప్పేవారు లేక పోయారు. కనుక ఏమి చెబుతున్నారో ఎవ్వరికీ కాని వాటికి అర్థం చెప్పేవారు లేక పోయారు. కనుక ఏమి చెబుతున్నారో ఎవ్వరికీ అర్థమయ్యేది కాదు. పరిశుద్ధాత్ముడు ప్రజలకు భాషలు మాట్లాడే వరం మాత్రమే ఇచ్చి వాటి కర్థం చెప్పే వరం ఇవ్వకుండా పొరపాటు చేసినట్లుగా అగుపడుతుండగా, మరి ఈ విషయంలో కొరింథీ సంఘం విమర్శించబడటం చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తుంది. దీనికి సరైన సమాధానం నేను తర్వాత అధ్యాయంలో చెబుతాను. ఎక్కడ కూడ పౌలు భాషలు మాట్లాడుటను నిషేధించలేదు (కొన్ని సంస్థాపరమైన సంఘాలుచేస్తున్న రీతిగా). దాని బదులుగా అతడు భాషలు మాట్లాడకూడదు అన్న దానిని అతడు నిషేధించాడు. దానిని దేవుని ఆజ్ఞగా ప్రకటించాడు (1కొరింథి 14: 37-39).[21] ఈ వరమును సరైన రీతిలో వాడినచో అది సంఘానికి జ్ఞానాభివృద్ధిని కలుగచేసి, దేవుని అద్వితీయ సన్నిధిని సంఘంలో స్థిరపరుస్తుంది. దేవుడు తన సత్యాన్ని చిత్తాన్ని గురించి ప్రజలకు గుర్తు చేస్తు వారిద్వార మాట్లాడుటయే భాషల పరమార్థం.

పౌలు 14వ అధ్యాయంలో ధారాళంగా భాషలు మాటలాడుదానికన్నా ప్రవచించుటయే శ్రేష్టము అన్న విషయము గురించి బలమైన కారణాలను తెలియజేసాడు. అతడు కొరింథీ సంఘస్థులను ప్రవచన వరమును కోరమని ప్రోత్సహించాడు, దీనినిబట్టి

[21] చాలామంది పరిశుద్ధాత్మ ప్రత్యక్షతలు మొదటి శతాబ్దములోనే ఉండి, అప్పుడే ఆగిపోయాయి అని చెప్పటం నాకు తెలుసు. అందువలన ఆది సంఘం ఏమి అనుభవించిందో దాన్ని వెతకటంలో మనకు కారణమే కనిపించటంలేదు మరియు భాషల్లో మాటలాడటం ఇక ఉపయోగం లేదు. నేటి సద్దూకయ్యులు లాంటి మనుష్యులపై నాకు ఏమి సానుభూతి లేదు. జపాను దేశపు భాష నేర్చుకొనక పోయినా చాలా సందర్భాల్లో నేను జపాను భాషలో దేవుణ్ణి స్తుతించడం జపాను దేశపు బోధకులు విన్నారు కనుక పరిశుద్ధాత్మ ఇచ్చే వరాలు ఆగిపోలేదని నాకు తెలుసు. నేను ఆశ్చర్యపోయేది ఏమిటంటే, నేటి సద్దూకయ్యులను ఇంకా పరిశుద్ధాత్మ పిలుస్తుంది, ఒప్పింపజేస్తుంది మరియు పాపికి నూతన మనస్సు అనుగ్రహిస్తుంది అంటూ అద్భుతాలు తప్ప పరిశుద్ధాత్మ కార్యాలు ఏమీ లేవని అంటారు. ఈ రకమైన సిద్ధాంతము మానవుడి అపనమ్మకం మరియు అవిశ్వాసము నుండి వచ్చినది, దీనికి బైబిలు ఆధారాలు లేవు మరియు క్రీస్తు యొక్క లక్ష్యానికి వ్యతిరేకంగా పనిచేస్తుంది. పౌలు 1కొరింథీ 14:37లో చెప్పిన ప్రకారం ఇది క్రీస్తుకు పూర్తి విరుద్ధం.

చూస్తేఎవరైతే పరిశుద్ధాత్ముని వరాలు కోరుకుంటారో అవివారిమధ్య ప్రత్యక్షపరచబడుతున్నట్లుగా కనిపిస్తోంది. అదేవిధంగా పౌలు థెస్సలోనీకయుల విశ్వాసులకు ఈ విధంగా బోధించాడు. "ఆత్మను ఆర్పకుడి. ప్రవచించుటను నిర్లక్ష్యం చేయకుడి" (1థెస్స 5:19). ఇది ఏమని తెలియచేస్తోందంటే విశ్వాసులు ప్రవచన వరం విషయంగా తప్పుడు దృక్పథం కలిగివుండటం ద్వార ఆత్మను "ఆర్పగలరు" లేక "అగ్నిని ఆర్పివేయగలరు". అందుచేత ఈ రోజుల్లో ప్రవచన వరం విశ్వాసుల్లో చాలా అరుదుగా కనబడుతోంది. ఇందులో సందేహమేలేదు.

## ఏ విధంగా ప్రారంభించాలి

గృహ సంఘమును గూర్చిన దేవుని దర్శనాన్ని పొందిన గృహ సంఘ స్థాపకులు లేదా సంఘ కాపరి/పెద్ద/నాయకుడు ఎవరైన గాని వారు పరిశుద్ధాత్మ ప్రేరణతో వారి పరిచర్యద్వార ఈ గృహసంఘములను స్థాపించారు. సంస్థాపరమైన సంఘం ఎవరినైతే పరిణితిచెందిన వ్యక్తి అంటుందో అతడు బైబిలు ప్రకారం నడుచుకునే ఒక సంఘ పెద్ద/కాపరి/నాయకుడు అయివుంటాడు అన్నది గుర్తుంచుకోండి. గృహసంఘ కాపరులకు ఎవ్వరికీ కూడ పరిచర్యకు సంబంధించిన ఒక క్రమబద్ధమైన విద్య అవసరంలేదు.

పరిశుద్ధాత్ముని ద్వార గృహసంఘ దర్శనం పొందిన గృహసంఘ స్థాపకుడు, తన సంఘములో చేరబోయేవారి విషయమై దేవుని దగ్గర కనిపెట్టుకొని ఉండాలి. అప్పుడు దేవుడు, అదే దర్శనాన్ని కలిగి అతని నేతృత్వాన్ని అంగీకరించే ప్రజలయొద్దకు అతన్ని నడిపిస్తాడు లేదా తన భావాలను అంగీకరించగల అవిశ్వాసులను యేసు నొద్దకు నడిపించి వారిని శిష్యులుగా తీర్చుటకు అతడు నడిపించబడుతాడు.

ఈ గృహ సంఘం అనెడి సాహసకృత్యమును ఆరంభించువారు, తమ సంఘ సభ్యులు కలసిమెలసి ఉండటానికి, బోధించుటను నేర్చుకొనటానికి, పరిశుద్ధాత్మతో నింపబడటానికి కొంచెం సమయం పడుతుందనే విషయం వారు ముందే గ్రహించటం మంచిది. వారి ప్రయాణమంతటిలో వారికి ఎన్నో పరీక్షలు, పొరపాట్లు ఎదురౌతుంటాయి. ప్రతివ్యక్తి పాలుపంచుకోవటం అనే ఈ పద్ధతి బైబిలుపరమైన సేవక నాయకత్వం , పెద్దలను సిద్ధపరచటం, పరిశుద్ధాత్మ నడుపుదల, వరాలు, సమిష్టి భోజనం, మంచి ఆధ్యాత్మిక వాతావరణం ఇవన్నీ కూడ ఇతరులకు వింతగా ఉంటాయి మరిముఖ్యంగా సంస్థాపరమైన సంఘ ఆరాధనకు అలవాటుపడినవారికి ఇది క్రొత్తగా ఉంటుంది. నూతనంగా స్థాపించబడిన గృహసంఘంలో సభ్యులపట్ల కరుణ, సహనం చూపటమనేది చాలా వివేకమైన పని. ప్రారంభదశలో ఈ గృహసంఘం బైబిలు పఠనం నిమిత్తం ఏర్పాటు చేయబడిన గృహ కూడికలాగ అనిపించవచ్చు. అనగా ఒక వ్యక్తి ఆరాధన నడిపించగా, మరొక వ్యక్తి ముందుగానే సిద్ధం చేసుకున్న బైబిలు అంశాన్ని బోధించటం, అందరూ కలసి సామూహిక ప్రార్థనచేయటం, తర్వాత సహవాస విందులో పాలుపంచుకోవటం ఇలాటి కార్యక్రమాలతో ఉన్న గృహ కూడికలాగా అనిపించవచ్చు. గృహసంఘం కొరకు బైబిలు ప్రకారంగా రూపొందించబడిన విధానాన్ని సంఘ కాపరి/పెద్ద/నాయకుడు అధ్యాయనం చేయటంవలన వారు ఇతర సంఘ సభ్యులను దేవునికి ఇష్టమైనరీతిలో

నడుచుకొనులాగున ప్రోత్సహించెదరు. తద్వార వచ్చేఫలితాన్ని చూసి ఆనందించగలరు.

ఈ గృహ సంఘ కూడికలు ప్రతి వారం ఒకొక్కరి గృహములో జరుగుతుంటాయి లేదా ఒక్క వ్యక్తే తన గృహమును ప్రతి వారం సంఘకూడిలకు అనుమతిస్తుంటాడు. అప్పుడప్పుడు కొన్ని గృహసంఘాలు వాతావరణం ఆహ్లాదకరంగా ఉన్నప్పుడు అందమైన ప్రదేశాలకు వెళ్ళి ఆరుబయట తమ కూడికలు జరిపిస్తుంటారు. తమ కూడిక సమయం మరియు స్థలం ఆదివారం పగటి పూటే ఉండాలన్న నిబంధన లేదు, సభ్యులందరికీ అనుకూలమైన సమయంలోనే జరుగుతుంది. చివరిగా 12మంది సభ్యుల కంటే అధిగమించకుండా ఒక చిన్న సంఘముగా స్థాపించటమే శ్రేయస్కరం.

## ఒక సంస్థ ఏవిధంగా గృహసంఘముగా మార్పుచెందును

ఈ పుస్తకం చదువుతున్న అనేకమంది పాస్టరులు సంస్థా పరమైన సంఘములలో పనిచేస్తూ వుండవచ్చు, బహూశా ప్రియమైన చదువరి నీవు కూడా వారిలో ఒకరివై యుంటావు. నేను వర్ణిస్తున్న సంఘం పట్ల ఉన్న నీ కోరిక అనెడి తీగను నేను మీటి ఉంటే, అప్పుడు నీవు ఈ మార్పును ఎలా తీసుకురావాలని ఆశ్చర్యపోతూ ఉంటావు. నీవు అనుకున్న సమయంలో అది చేయుటకు నేను నిన్ను ప్రోత్సహిస్తాను. కేవలం బైబిలు సత్యాలను మాత్రమే బోధిస్తూ యేసుకు విధేయత చూపే శిష్యులను తయారు చేయుటకు నీవు ఏర్పరచుకొని ఉన్న విధానములోనే నీవు చేయగలిగినది చేసూ, ఆవిధంగా ప్రారంభించు. నిజమైన శిష్యులు బైబిలు ఆధారిత సంఘ నిర్మాణ తీరును అర్థం చేసుకున్నందున ఆ విధానానికి మారుటకు ఇష్టపడుతుంటారు. మేకల వంటి వారు మరియు మత ఛాందస్తులు అటువంటి మార్పులకు సముఖత చూపరు.

రెండవది, ఈ అంశం గురించి బైబిలు ఏమి చెబుతోందో పరిశీలించండి. అలాగే మీ సంఘస్తులకు గృహ సంఘ నిర్మాణ తీరును గురించి మరియు అందులో దాగివున్న ఆశీర్వాదాల గురించి వివరించండి. చివరకు నీ ఆదివార సాయంత్రపు కూడికను లేదా వారం మధ్యలో జరిగెడి కూడికను రద్దుచేసుకొని వారం వారం జరిగే చిన్న సహవాస కూడికలను వాటిని నడిపించగల పరిణితి చెందిన విశ్వాసుల ద్వార గృహములో ప్రారంభించు. ప్రతిఒక్కరూ హాజరు అవులాగున వారిని ప్రోత్సహించు. సాధ్యమైనంతవరకు బైబిలుపరమైన గృహసంఘ నమూనాను దాని విధానాలను అనుసరించుటకు నీ కూడికల రూపురేఖలను మారుస్తు వెళ్ళు. ఆ తరువాత ప్రజలు తమ చిన్న సంఘంలో ఉన్న ఆశీర్వాదాల పట్ల మనస్ఫూర్తిగా ఆనందించుటకు వారికి సమయమిమ్ము.

ప్రతి ఒక్కరు ఈ గృహ కూడికల పట్ల ఆనందించటం మొదలెట్టాకా అప్పుడు వచ్చే నెలలో ఫలానా ఆదివారం "ఆది సంఘ ఆదివారం"గా జరపబడును అని నీవు ప్రకటింపవచ్చు, ఆ ఆదివారమున చర్చి మూసివున్న సమయమున ప్రతి ఒక్కరు సంఘం చేసినట్లుగానే గృహసంఘం నందు కూడుకొనుటకు వెళ్ళుదురు. అక్కడ వారు, సమిష్టి భోజనం కడుపార ఆరగించెదరు, అదేవిధంగా ప్రభురాత్రి భోజనం, సహవాసం, ప్రార్థన, ఆరాధన,

బైబిలు పాఠములను, ఆత్మీయ వరాలను పంచుకోవటం మొదలగు కార్యక్రమాలలో పాలుపంచుకొనెదరు. అది ఫలితం సాధించినట్లయితే, ప్రతి నెలలో ఒక ఆదివారం అటువంటి కూడికలను జరిపించవచ్చు, దాని ఫలితం బట్టి రెండు ఆదివారాలు, ఆ తరువాత మూడు ఆదివారాలు అలా పెంచుతూ వెళ్ళవచ్చు. తుదకు ప్రతి గుంపును ఒక స్వతంత్ర గృహ సంఘముగా ఉండునట్లుగా చేసి అది స్వేచ్ఛగా అభివృద్ధి చెందుటకును, ఎదుగుటకును అనుమతించవలెను, రెండు నెలల కొకసారి ఒక పెద్దకూడికగా అందరూ కలవటం మంచిది.

నేను వర్ణించినట్లుగా ఈ మొత్తం మార్పు తీసుకురావటానికి 2 లేక 3 సంవత్సరాలు పట్టవచ్చు. లేదా నీవు ఇంకా ఎంతో జాగ్రత్తగా ఆచితూచి అడుగువేయాలనుకుంటే నీకు సన్నిహితమైన కొద్దిపాటి సభ్యులతో వారిని నీవు నడిపించగలను అనే నమ్మకం ఉన్నచో వారితో ఒక గృహ కూడికలాగా మొదట ప్రారంభించు. (తిరిగి చెబుతున్నాను, గృహ సంఘాలు ఆదివారం ఉదయముననే కూడుకోవలసిన అవసరం లేదు). ఇది ప్రయోగాత్మకంగా ఉండి మనందరికీ అనుభవపూర్వకమైన పాఠంగా ఉంటుంది.

ఇది విజయం సాధించినట్లయితే దానిని పర్యవేక్షించుటకు ఒకరిని నియమించి దానిని ఒక స్వతంత్ర సంఘముగా నెలకు ఒకసారి సంస్థాపరమైన సంఘములో జరుగు ఆదివార ఆరాధనకు మాత్రమే వెళ్ళులాగున ఒక స్వతంత్ర సంఘముగా ఉండులాగున దానికి స్వేచ్ఛ నివ్వవలెను. ఈ విధంగా నడుచుకున్నట్లయితే ఈ క్రొత్త సంఘం ఇంకను తల్లి సంఘములో ఒక భాగంగా భావించబడి సంస్థాపరమైన ఆ సంఘ సభ్యుల దృష్టికి వ్యతిరేకంగా కనిపించదు. కనుక ఈ సంస్థాపరమైన సంఘముచే స్థాపించబడిన మరొక గృహసంఘములో సభ్యులుగా ఉండులాగున తల్లిసంఘములోని ఇతర సభ్యులను ప్రభావితం చేయుటకు ఆస్కారం వుంటుంది.

మొదట సంఘం అభివృద్ధిచెందినట్లయితే, ప్రార్థనపూర్వకంగా దానిని విభజించవచ్చును, అప్పుడు రెండు సంఘాలకు మంచి కాపరులు మంచి ఆత్మీయ వరములు కలిగిన సభ్యులు ఉందురు. అప్పుడు రెండు సంఘాలు నెలకొకసారి కూడుకోవాలన్న ఒప్పందం ప్రకారం రెండు సంఘాలు ఆ సందర్భంలో పెద్ద సంఘముగా కూడు కొనవచ్చును.

నీవు ఏమార్గం తీసుకున్నా సరే నీ దృష్టంతా లక్ష్యం వైపే ఉండాలి. ఎన్ని నిరాశలు ఎదురైన స్థిరంగా ఉండు. గృహ సంఘంలో వివిధ మనస్థత్వాల ప్రజలు ఉంటారు, ప్రజలు ఉన్నచోట కొన్నిసమస్యలు సాధారణంగా వస్తుంటాయి. అయిననూ అధైర్యపడకు.

మీ సంస్థాపరమైన సంఘ సభ్యులందరూ ఇటువంటి మార్పును తీసుకు వస్తారు అన్నది జరగనిపని. అది అసంభవం కనుక సంస్థను వదిలి ఈ గృహసంఘానికి లేదా గృహసంఘాలకు నిన్ను నీవు ఏవిధంగా సమర్పించుకుంటావు అన్నది నీవు నిర్ణయించుకోవాలి. అదినీకు ఒక విశిష్టమైన రోజుగా నీ జీవితంలో ఉండిపోతుంది!

## ఆదర్శవంతమైన సంఘం

దేవుని దృష్టిలో ఒక పెద్ద చర్చి భవనం కలిగి మరియు ప్రతి ఆదివారమున వేల

సంఖ్యలో కూడుకునే ఒకపెద్ద సంఘ పాస్టరు కంటే కూడా గృహ సంఘ పాస్టరు విజయవంతుడిగా అగుపడతాడా? అవును, అతను గనుక విధేయత కలిగిన శిష్యులను అనేకమందిని చేస్తూ యేసును ఆదర్శంగా తీసుకుని, వారానికి ఒక్కసారే కూడుకొని చర్చిలో జరుగు కార్యక్రమమును వీక్షిస్తూ అసందర్భోచితమైన లేఖనముల నుండి తయారు చేయబడిన వినోదాన్ని పంచే ప్రసంగాలను వింటూ ఊరికినే సరదాగా కూడుకునే మేకలవంటి వారిని అంగీకరించని వ్యక్తి దేవుని దృష్టిలో విజయం పొందినవాడు అవుతాడు.

ఏ పాస్టరు అయితే గృహ సంఘ మాదిరిని అనుసరిస్తుంటాడో అతడు పెద్ద సంఘాన్ని ఎప్పుడు కలిగి ఉండడు. తన శిష్యులు మరికొందరిని శిష్యులుగా చేస్తున్నందున,అతను ఈ పరుగులో శాశ్వితమైన ఫలప్రాప్తిని కలిగి ఉంటాడు. నలభై లేక ఏభై మంది సభ్యులున్న చిన్న సంఘ కాపరులు ఇంకా ఎక్కువ ఉండటానికి ప్రయత్నిస్తూ ఉంటారు. వారు ఆ ఆలోచనను మార్చుకోవలసి వస్తుందేమో. వారి సంఘాలు ఇదివరకే పెద్ద సంఘాలై ఉండవచ్చు. వారు పెద్ద భవనం కోసం ప్రార్థించడం మానుకొని, ఆ రెండు గృహసంఘాలను నడిపించుటకు ఎవరు నియమించబడాలి అన్న దాని గురించి ప్రార్థించవలెను. (అదేగనుక జరిగితే దయచేసి మీ శాఖలకు పేరుపెట్టకండి మరియు "బిషప్" అన్న బిరుదును అంగీకరించకండి).

పెద్ద సంఘాలను కలిగియుండాలి అన్న ఆలోచనలకు స్వస్తి చెప్పడం అవసరం. ఒకవేళ బైబిలును ఆధారంచేసుకొని మనం తీర్పు చేయవలసి వస్తే చిన్న సంఘాలలో వందలాది శిష్యత్వపు శిక్షణ పొందని బోధకులు ఉంటారు. వారు ఒక ప్రత్యేకమైన భవనంలో కలుసుకున్నప్పుడు పూర్తిగా కొత్తవారిగా పరిగణించబడుతారు. మొదటి అపొస్తలులలో ఎవరైన ఒకరు ఈ ఆధునిక సంస్థాపరమైన సంఘాన్ని దర్శించి వున్నట్లయితే వారు ఏమీ అర్థంకాని స్థితిని ఎదుర్కొనేవారు.

## అంతిమ ఆక్షేపణ

పాశ్చాత్య దేశాలలో ప్రజలు సంఘం గృహములో కూడుకొనవలెను అన్న ఆలోచనను ఎప్పటికీ సమ్మతించరు. అటువంటి సంస్కృతిలో క్రైస్తవ్యం ఒక భాగమైపోయింది. సంస్థాపరమైన సంఘ భవనములలోనే కూడుకోవాలి అన్నది వారి వాదన.

మొదటిది, పాశ్చాత్య దేశాలలో సంఘ ఉద్యమం చాలా వేగంగా పుంజుకుంటు ఉన్నందున ఇది నిజం కాదని రుజువు అవుతున్నది.

రెండవది, ప్రజలు అదివరకే గృహములలో విందులకు, పార్టీలకు, సహవాసాలకు, బైబిలు పఠనములకు, గృహ కూడికలకు కలుసుకోవటం అలవాటు పడ్డారు. కనుక గృహములో సంఘము నడుపుట అన్న ఆలోచనను ఒప్పుకోవటానికి పెద్ద అసమ్మతిని చూపరు.

మూడవది, మతాను సారమైన ప్రజలు "ఆధ్యాత్మిక మేకల" వంటివారు, వారు గృహసంఘములను గూర్చిన ఉద్దేశ్యాన్ని ఎప్పటికీ సమ్మతించరు. తమ పొరుగువారికి వింతగా

కనిపించే పనులను వారు ఎప్పటికీ చేయరు. అయితే యేసుకు నిజమైన శిష్యులు బైబిలుపరమైన ఆధారాలను అర్థం చేసుకున్నాక ఈ గృహసంఘమును గూర్చిన ఉద్దేశ్యాన్ని అంగీకరిస్తారు. శిష్యత్వపు విషయంలో ఈ చర్చి భవనములు ఎంత నిరుపయోగంగా ఉన్నాయోనన్నది వారు వెంటనే గ్రహిస్తారు. నీవు ఒక పెద్ద చర్చి భవనాన్ని "కర్ర,గడ్డి, కొయ్యకాలు" తో నిర్మించాలనుకుంటే (1కొరింథీ 3:12) నీకు ఒక భవనం అవసరం కాని ఓరోజు అది కాలిపోతుంది. అయితే నీవు శిష్యులను మరియు శిష్యులను సిద్ధపరచువారిని తయారుచేయాలనుకుంటే క్రీస్తు సంఘాన్ని "బంగారు, వెండి, ప్రశస్తమైన రాళ్ళతో" నిర్మించాలనుకుంటే, నీవు ఈ ఇహలోక భవనములను గురించి నీ శక్తిని, డబ్బును వృధా చేసుకోవలసిన అవసరం లేదు.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ రోజుల్లో ప్రపంచంలోనే అతిగొప్ప సువార్త ఉద్యమము ఏదంటే, చైనాలోని గృహ సంఘాలు చేపట్టిన "యెరూషలేమునకు తిరిగివెళదాం" అనెడి ఉద్యమం, ఇది ఒక ప్రత్యేకమైన ఉపాయం అనుసరించింది, ఏదనగా 10/40 కిటికీని సువార్తీకరించటానికి వాళ్ళేమంటున్నారంటే, "ఎక్కడైన ఒక సంఘభవనం నిర్మించాలనే ఆశ మాకు లేదు. ఇది సువార్త వేగంగా వ్యాప్తి చెందేలా చేసి అధికారుల దృష్టిలో పడకుండా చేస్తుంది మరియు మా వనరులన్నీ సువార్త పరిచర్యకు వినియోగించేలా మమ్మల్ని తయారుచేస్తుంది."[22] ఇది వాస్తవంగా మనందరకూ ఒక జ్ఞానవంతమైన మరియు బైబిలుపరమైన ఉదాహరణగా ఉన్నది.



[22] పాల్ హ్యాట్టవే, ***బ్యాక్ టు జెరూసలం***, (కార్లైల్: పికాంట్, 2003), పేజి 58.